

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 19, జనవరి 2024 16 పేజీలు


## జాతర పనులను త్వరగా పూర్తి చేయాలి



16లో...

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ భవేష్ మిశ్రా**

*రేగొండ, ప్రభాతవార్త*

మినీ మేడారం జాతర పనులను త్వరగా పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం మండలంలోని తిరుమలగిరి శివారు బుగులోని గుట్టల సమీపంలో సమ్మక్క సారక్క జాతర గద్దెల వద్ద జరుగుతున్న

# అన్యాక్రాంతమైన... ఆలయ భూములు



వివరాలు 2 లో..

- బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి ఆమడదూరంగా దేవాలయాలు
- కాంగ్రెస్ పాలనలో ఆలయాల అభివృద్ధి జరిగేనా...?
- దేవాలయాల అభివృద్ధిపై మంత్రి కొండ సురేఖ ఫోకస్
- నాడు దాతృత్వం చాటిన కొండా దంపతులు
- మంత్రి కొండా, ఎమ్మెల్యే రేవూరి చొరవతో జాతర అభివృద్ధికి 59.65 లక్షల నిధులు మంజూరు చేసిన సీఎం



2 లో..

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పది సంవత్సరాల గులాభి పార్టీ పాలనలో ఆలయాల అభివృద్ధి దేవుడెరుగు కానీ ఆలయాల భూములు అన్యాక్రాంతం అయినాయి. ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వకుండా గత ప్రభుత్వంలోని పెద్దలు దేవాదాయ భూములను సైతం కాజేసిన సంఘటనలు కోకొల్లలు, అసైన్డ్ ప్రభుత్వ గుట్టభూములు కాజేయడమే కాకుండా దేవుడి మాన్యాల క్రింద భూములను సైతం కాజేశారు. చారిత్రాత్మకమైన ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో నాడు కాకతీయులు నిర్మించిన దేవాలయాల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా

# నష్టాల బాటలో.. అన్నదాతలు



- మిల్లులకు ఇంకా తరలిపోతున్న ధాన్యం
- అకాల వర్షాలు వరికోతలు ఆలస్యానికి, దిగుబడి తగ్గడానికి కారణమయ్యాయి

*ములుగు, ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలోని పలు మండలాల పరిధిలో గల గ్రామాల నుండి వరి ధాన్యం రైస్ మిల్లులకు ఇంకా తరలిపోతుంది. ఓ వైపు రబీ సీజన్‌కు వరినార్లు పోసుకుంటూ దుక్కులు సిద్ధం చేసుకుంటున్న రైతులు ఖరీఫ్ సీజన్ లో పండించిన వరి ధాన్యంను సిఎంఆర్ ద్వారా రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. అకాల వర్షాల కారణంగా ములుగు ప్రాంతంలోని రామప్ప, లక్నవరం చెరువుల కింద సాగుచేసిన వరి పంటల కోతలు ఆలస్యమయ్యాయి. ఈ క్రమంలో రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు నష్టపోయారు. అందులో భాగంగానే ములుగు జిల్లాలో ఉన్న చెరువులు కుంటల కింద సాగుచేసిన వరిధాన్యం వర్షాల కారణంగా దిగుబడి తగ్గిపోయింది. వరికోతలకు కోత మిషన్‌ల కిరాయి ఎక్కువ కావడం, దిగుబడి తక్కువ కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. సన్న ధాన్యం కు రేటు సుమారు రూ. 2300 నుండి రూ. 2500 ల వరకు ఉండగా, దిగుబడి ఆశించిన మేరకు లేకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అనుకోకుండా కురిసిన వర్షాలు, తెగుళ్ల ఉధృతికి కారణం అవడమే కాక వరి కోతలు ఆలస్యం కావడం, దిగుబడి తగ్గడానికి కారణంగా నిలిచాయి.

# భక్తులతో పులకరించిన.... మేడారం



వివరాలు 2 లో..

- గద్దెలతో పాటుగా జాతర పరిసరాల్లో విడిది చేసిన భక్తులు
- అడవిలో సైతం భక్తుల వంటవార్పు

*మేడారం, ప్రభాతవార్త :*

భక్తులతో మేడారం అంతా పులకరించి పోయింది. పొరుగు రాష్ట్రాల నుండి వేలాది వాహనాలు మేడారం చేరుకుంటున్నాయి. బుధ, గురు, రెండు రోజుల పాటు భక్తులు జన సంద్రంగా మారింది. గతంలో కూడా జాతరకు నెల ముందుగానే భక్తుల ఇంత విపరీతంగా రాలే దంటున్నారు. ఈ సారి జాతరకు ముందస్తుగా భక్తులు రావడం, ముందస్తుగా మొక్కులు సమర్పి స్తున్నారు. రెండు రోజుల పాటుగా తరలి వచ్చిన భక్తులు అడవిలో వాహనాలు నిలుపుకుని చెట్లకిందనే వంట వార్పులు చేస్తున్నారు. యేట పోతులను గద్దెల పైకి తీసుకువచ్చి మొక్కులు సమర్పిస్తున్నారు.

**-జంపన్నవాగులో భక్తుల కోసం ఏర్పాట్లు**

వేలాదిగా తరలి వచ్చిన భక్తులు జంపన్నవాగు చేరుకుంటున్నారు. భక్తులు స్నానాలు చేసేందుకు నల్లాలను ఏర్పాటు చేసి నీళ్లను వదిలారు. వాగుకు ఇరువైపులా మెట్లపై నల్లాలను బిగించారు. చల్లని పరిశుభ్రమైన నీళ్ళతో పుణ్యస్నానాలు పులకరించి పోయింది. నెల రోజుల ముందుగానే మైనర్ ఇరిగేషన్

- భక్తుల వాహనాలతో కిటకిటలాడిన రోడ్లు
- అంతర్గత రోడ్లకు ప్రగతి పనులు

# భక్తులతో పులకరించిన మేడారం

**మొదటి పేజీ తరువాయి :**

బిగించారు. చల్లని పరిశుభ్రమైన నీళ్ళతో పుణ్య స్నానాలు పులకరించి పోయింది. నెల రోజుల ముందుగానే మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు ఏర్పాట్ల కోసం నిర్విరామంగా కృషి



చేస్తున్నారు. ఏర్పాట్లను తొందరగా చేసేందుకు



తగినంతమంది కూలీలు మెకానిక్‌లను పిలిపించారు. భక్తులకు తొందరగా అందించడం అనేది ఇబ్బందితో కూడుకున్న పని అని అధికారులు అంటున్నారు.

**-భక్తులకు సౌకర్యంగా రోడ్ల నిర్మాణం**

గద్దెల పరిసరాల్లో పాడైన రోడ్లను తొలగించారు. వాటి స్థానంలో సిమెంట్ రోడ్లను నిర్మిస్తున్నారు. ఐటిడిఏ క్యాంపు కార్యాలయం వెనుక భాగాన చిలకలగుట్టకు వెళ్ళే రహదారికి ఎడమవైపున ఇండ్ల వెనుక రోడ్డును పనులు పూర్తి చేశారు. దీంతో అంతర్గత రోడ్ల సౌకర్యం భక్తులకు కుదిరింది. పంచాయతీరాజ్ శాఖ అధికారులు వారం రోజుల పాటు మేడారంలో తిష్ట వేసి పనులను చేపిస్తున్నారు. ఇంకా రెండు మూడు ప్రదేశాలలో రోడ్డు పనులు సాగుతున్నాయి. దీంతో అంతర్గత నిర్మాణం పనులు పూర్తి అవుతాయని అధికారులు చెప్తున్నారు. ఏది ఏమైనప్పటికి ఈ సారి జరిగే జాతరకు అంతర్గతంగా పంచాయతీరాజ్ శాఖ అధికారులు విశేషంగా కృషి చేస్తూ రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తున్నారు.

# అన్యాక్రాంతమైన ఆలయ భూములు

**మొదటి పేజీ తరువాయి :**

అన్న చందంగా పరిపాలన ఉండేదని ఆలయ భూములను భూకబ్జాదారులు మింగేస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్న విమర్శలు గత ప్రభుత్వంలో వెల్లువెత్తాయి. చారిత్రాత్మకమైన ఓరుగల్లు నగరంలో హన్మకొండ నగరంలోని శ్రీభక్తఅభయాంజనేయ పరిధిలోని దేవాదాయ శాఖ భూములను సైతం భూకబ్జాదారులు ప్లాట్లుగా చేసి అమ్మేసిన సంఘటనలు నగరంలో బహిరంగంగానే చర్చనీయాంశమైంది. ఆలయ భూములను కాపడటానికి ప్రజలు స్వచ్ఛందంగా తిరగబడటంతో కబ్జాదారులు కొంత వెనక్కి తగ్గారు. సహజ వనరులను కొల్లగొట్టారనే అపవాదం గత ప్రభుత్వం మూటగట్టుకుంది. చారిత్రాత్మకమైన నేపథ్యం కలిగిన మేడారం సమ్మక్క-సరలమ్మ జాతర ప్రతి రెండు సంవత్స రాలకు ఒకసారి తాడ్వాయి మండలంలో జరిగే జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద జన జాతర అని చెప్పవచ్చు. అదేవిధంగా ఆత్మకూరు మండలం అగ్రంపాడులో పూర్వం నుండి సమ్మక్క సారలమ్మ మినీ జాతర అత్యంత



వైభవంగా జరుగుతుంది. కాగా గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదష్‌లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పరకాల ఎమ్మెల్యేగా ఉన్న కొండా



సురేఖ, కొండ మురళీధర్‌రావులు అగ్రంపహాడ్ మినీజాతరపై ప్రత్యేక శ్రద్ద వహించి కొండ మురళీధర్‌రావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం భక్తుల సౌకర్యార్ధం ఎకరం భూమిని సొంత డబ్బులతో కొనుగోలు చేసి తమ దాతృత్వాన్ని చాటారు. కాగా గత పది సంవత్స రాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జాతరను అభివృద్ధి చేస్తామని స్థానిక ఎమ్మెల్యేతో పాటు పాలకులు చెప్పినప్పటికి అగ్రపహాడ్ జాతర అంతంత మాత్రంగానే అభివృద్ధి చెందిందనే విమర్శలు ఉన్నాయి. కాగా పది ఎకరాల స్థలంలో పార్కును సైతం ఏర్పాటు చేసి మినీ మేడారం జాతరను అభివృద్ధి చేస్తామని గత పాలకులు హామీలు ఇచ్చినప్పటికి అట్టి హామీలను నిలబెట్టుకోలేక పోయారని విమర్శలు వెలువడుతున్నాయి. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో మినీమేడారంగా పేరొందిన లక్షలాది మంది భక్తులతో కిటకిటలాడే అగ్రంపాడు జాతర తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా అభివృద్ధి జరగాలని జిల్లా ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

**అయాల అభివృద్ధిపై కొండ ఫోకస్....**

కాగా నూతనంగా కొలువైన ప్రభుత్వంలో ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ తూర్పు నుండి గెలిచిన శ్రీమతి కొండా సురేఖకు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి



బాధ్యతలను కాంగ్రెస్ అదిష్టానం అప్పచెప్పిన విషయం విధితమే. బాధ్యతలు చేపట్టిన శ్రీమతి కొండా సురేఖ అటవీశాఖ, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షలు జరిపి ఆలయాల అభివృద్ధిపై, అన్యాక్రాంతమైన అటవీ, దేవాదాయ భూములపై నివేదికలు ఇవ్వాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో మంత్రి కొండ సురేఖ కృషితో దేవాలయాల అభివృద్ధి శరవేగంగా జరగాలని ఓరుగల్లు ఉమ్మడి జిల్లా ప్రజలు కోరుతున్నారు. కాగా ఇటీవలనే అగ్రంపాడు మిని మేడారం జాతర అభివృద్ధికి



నియోజకవర్గ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి మంత్రి కొండా సురేఖతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని జాతర అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరగా 59.65 లక్షల రూపాయల నిధులను విడుదల చేస్తూ జీవో జారి చేశారు.

## జాతరలో సేవలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### మల్లన్న ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు

ఐనవోలు,ప్రభాతవార్త

ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో బ్రహ్మోత్స వాలు(జాతర)లో భక్తులకు ఇబ్బంది కలుగకుండా సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు,పారిశుద్ధ్య సిబ్బందికి ఆలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు గురువారం ఒక ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ నేతృత్వంలో జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పని చేసి సేవలు అందించిన 16శాఖల అధికారులు, సిబ్బందికిప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## నారాయణరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

మరిపెడ,జనవరి18,ప్రభాతవార్త



మండలంలోని బుర్హాన్‌పురం గ్రామానికి చెందిన గడ్డం నారాయణరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. తొలుత నారాయణరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో కుటుంబ సభ్యులు నల్లు శ్రీకాంత్‌రెడ్డి, నల్లు అశోక్‌రెడ్డి, సంజీవరెడ్డి, గడ్డం వెంకట్‌రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కళ్లెం జాన్‌రెడ్డి, మండల నాయకులు కోట వెంకట్‌రెడ్డి, పాశం నరేష్‌రెడ్డి, నెహ్రునాయక్, ఐలమల్లు, కొన్నె సోమయ్య, అంజి, సురేష్, జాగటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విహెచ్పీఎస్ నూతన కమిటీలు ఎన్నిక

ఐనవోలు,ప్రభాతవార్త



మండల కేంద్రంలో మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్కల నారాయణ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి,విహెచ్పీఎస్ మండల నూతన కమిటీల ఎన్నిక జరిగింది.మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షుడిగా సింగారపు మాణిక్యం,ఉపాధ్యక్షులుగా ఇల్లందల కొమురయ్య,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడిగా చింత అశోక్,ప్రధాన కార్యదర్శి సింగారపు చంద్రమౌళి,అధికార ప్రతినిధిగా బరిగెల కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా రమేష్,విహెచ్పీఎస్ మండల అధ్యక్షుడిగా సింగారపు స్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సమావేశంలో జిల్లా ప్రచార కార్యదర్శి కట్కూరి ప్రవీణ్,జిల్లా నాయకులు బరిగెల వెంకన్న,కొత్తూరి ప్రతాప్, తాటికాయల కుమార్,బరిగెల కుమార్,ఇ.బాబు,బర్ల బాబు,బొంగుల సతీష్, కొత్తూరి అనిల్‌కుమార్, బరిగెల దిలీప్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## ఎఫ్ఎస్‌సిఎస్ మార్ట్‌ను సందర్శించిన నాబార్డ్ సీజీఎం సుశీల

ఐనవోలు,ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల ఎఫ్ఎస్‌సిఎస్ నందనం మార్ట్‌ను తెలంగాణ నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ చింతల సుశీల గురువారం సందర్శించారు.నందనం సొసైటీ ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన మార్ట్‌ను సీజీఎం సుశీల పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ముందుగా వరంగల్‌కి వచ్చిన నాబార్డ్ సీజీఎం సుశీల,డీజీఎం శ్రీనివాస్‌లను ఉమ్మడి వరంగల్ జిల్లా డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో డిడిఎం చంద్రశేఖర్,రవి, హన్మకొండ డిసిఓ నాగేశ్వర్‌రావు,బ్యాంకు సీఈవో ఎండి వజీర్ సుల్తాన్, ఏజీఎం రాజశేఖర్,సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు,సంఘం డైరెక్టర్లు,బ్యాంకు ఇంజినీర్ మోహన్,సొసైటీ సీఈవో సంపత్,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్ మృతి

చెన్నారావుపేట, జనవరి 18, ప్రభాతవార్త

చాతిలో నొప్పితో ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్ మృతిచెందిన సంఘటన మండలంలోని లింగగిరి గ్రామంలో గురువారం ఉదయం నెలకొంది. స్థానికులు కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కనుకుల వేణు అనే వ్యక్తి చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలో బస్సు డ్రైవర్‌గా పనిచేశాడన్నారు. సంక్రాంతి పర్వదిన సెలువులు ముగియగానే గురువారం ఉదయం విద్యార్థులను తీసుకెళ్లేందుకు సిద్ధమై వెళుతున్నాడన్నారు. ఈ క్రమంలో ఇంట్లో నుండి బయటకు రాగానే చాతిలో నొప్పి వచ్చి క్రిందపడిపోయాడన్నారు. వెంటనే స్థానిక వైద్యుడిని చూపించగా అప్పటికే పరిస్థితి విషమంగా ఉండటంతో నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరళించారన్నారు. అప్పటికే నొప్పి ఎక్కువై మృతిచెందాడన్నారు. మృతుడికి ఇద్దరు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు తల్లిదండ్రులు ఉన్నారన్నారు.



**నాటి జన్మభూమిలో కళాకారుడిగా గుర్తింపు....**

కాగా వేణు పాఠశాల స్థాయి నుండే కళారంగంపై మక్కువ ఉందన్నారు. అదే క్రమంలో నాటి తెలుగు దేశ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం గ్రామ గ్రామాన జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. గ్రామంలోని కొంత మంది యువకులతో కలిసి వేణు సాంస్కృతిక కళాబృందంలో పాల్గొన్నాడన్నారు. తన ఆటపాటలు, గేయాలతో వేణు ఎంతగానో గుర్తింపు తెచ్చుకున్నాడన్నారు. పాటే ప్రాణంగా భావించి ఎక్కడ కార్యక్రమాలు జరిగినా బృందం సభ్యులంతా వెళ్లేవారన్నారు. నాటి నుండి నేటి వరకు పాటలను నమ్ముకొని కళాకారుడిగా రాణిస్తూ కుటుంబ పోషణ కోసం పాఠశాలలో డ్రైవర్‌గా చేరి ప్రభుత్వం ఆదుకోకున్నా కుటుంబాన్ని పోషించుకుంటున్నాడన్నారు. కాగా వేణు అకాల మరణంతో గ్రామంతో పాటు స్థానిక సిద్దార్థ గురుకులంలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతి విషయం తెలుసుకున్న సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు, తోటి వైన్ డ్రైవర్లు గ్రామానికి చేరుకొని బోరున విలపించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అందరితో అన్యోన్యంగా ఉంటూ సరదాగా ఉండే వేణు మృతి పట్ల తోటి మిత్రులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు విచారం వ్యక్తం చేశారు. గతంలో వేణు వార్డు సభ్యుడిగా ఎన్నికై రాజకీయాల్లో కొనసాగడంతో ఆయన అంతిమయాత్రలో కన్నీటి వీడ్కోలు పలికారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన బొన్నె వెంకన్న, జక్క అశోక్, గ్రామ సర్పంచ్‌కు మాదారపు భాస్కర్, మాదారపు శ్రీనివాస్, ఎడబోయిన కుమార్, యాకాంబ్రం, వీకటి రాజు తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కళా బృందం సభ్యుడు గిద్దెరామ్‌నర్సయ్య ఆధ్వర్యంలో కళాకారులు వేణును స్మర్మించుకుంటూ ఆలపించిన పాటలు పలువురిని కంటతడి పెట్టించాయి.

## నేరాలు-దారుణాలు

## ఏబీఎస్ఎఫ్ పోరాట ఫలితం నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నిధుల కేటాయింపు



నర్సంపేట, జనవరి 18, ప్రభాతవార్త

నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాటు వరంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నిధులు కేటాయించాలని ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు నరసనగా చేయగా నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నిదులు కేటాయించాలని కృషి చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి, డీఐఈవో మాధవరావు, నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఏబీఎస్ఎఫ్ సంఘం తరుపున అభినందనలు తెలపారు.

## అభివృద్ధి పనులకు ప్రతిపాధనలు సిద్ధం చేయాలి

-డీపీవో కల్పన



చెన్నారావుపేట, జనవరి 18, ప్రభాతవార్త

గ్రామాలు, మండల స్థాయిలో అభివృద్ధి పనులకు ప్రతిపాధనలు సిద్ధం చేయాలని డీపీవో కల్పన అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రజాప్రతినిదులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో మండల స్థాయి సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రతిపాధనల తయారిపై వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉంటూ అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజా అవసరాలు, సమస్యల పరిష్కారాలు అభివృద్ధి ఎజెండాగా తీసుకోవాలన్నారు. అలాగే దీనిపై గ్రామస్థాయిలో సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను భాగస్వాములు చేయాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా రెండు రోజుల్లో పూర్తి కావాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో భారతి, ఎంపివో శ్రీధర్‌రాజు, పుల్లయ్యబోడు గ్రామ సర్పంచ్ సమ్మునాయక్ తదితరులు ఉన్నారు.

## పల్లె దీపాల పాఠల పుస్తకం ఆవిష్కరణ

దుగ్గొండి, జనవరి 18, ప్రభాతవార్త

మండలంలోని తొగర్రాయి హైస్కూల్‌లో కవి రచయిత, చిలువేరు శ్రీనివాస్‌లు రచించిన పల్లె దీపాల పాటల పుస్తకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్, పల్లె దీపాల పాటల పుస్తకం పాఠశాల గ్రంధాలయానికి వితరణ చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయుడు పిల్లలకు బోధించడమే కాకుండా సమాజానికి పల్లె దీపాల పాటలు తెలియజేయడం ఎంతో అభినందమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరచారి, సారయ్య, సుశీల, రఘు, కౌర్, స్వప్న, ఐలయ్య, పద్మశ్రీ, ఈదుల వీరస్వామి, నీరజ, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సంపేటలో దొంగల హల్‌చల్

-8లక్షల నగదు చోరి



నర్సంపేట, జనవరి 18, ప్రభాతవార్త

పట్టణంలోని శివశక్తి నగర్‌లో బుదవారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శివశక్తినగర్‌కు చెందిన మొలుగూరి నాగేందర్ కుటుంబ సభ్యులతో కొత్తకొండ జాతరకు వెళ్లారు. ఇదే అదనుగా భావించిన దొంగలు రాత్రి ఇంట్లో చొరబడి రూపాయలు 8లక్షల నగదును అపహరించుకుపోయారు. గురువారం తెల్లవారుజామున చుట్టుపక్కన వాళ్ళు చూసి స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ రవికుమార్, ఎస్ఐ శీలం రవిలు సిబ్బందితో వెళ్లి ఇంటిని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదేవిధంగా ఈ దొంగలు పక్కనే ఉన్న మరో ఇంటిలో కూడా చోరికి పాల్పడినట్లు తెలుస్తోంది.

## సీతారామాలయంలో ధర్మకర్తల ప్రత్యేక పూజలు



నల్లబెల్లి, జనవరి 18, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కీర్తిశేషులు కొండా జీడికంటి రామయ్య దాతల సహకారంతో నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో గురువారం రామయ్య కుటుంబ సభ్యులు, దేవాలయ శాశ్వత ధర్మకర్తలు పూర్ణకుంబంతో ప్రత్యేక పూజలు నిర్వహించి మూల విరాట్ స్వామివార్లకు పట్టు వస్త్రాలను అందజేశారు. స్థానిక అర్చకులు సైతం ఈ కుటుంబ సభ్యులు కావడంతో జరిగిన పూజకు ప్రత్యేకత చాటుకుంది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టసంతోషాలతో భోగ భాగ్యాలతో ఉండాలని సీతారామచంద్రస్వామిని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణస్వామి, భాస్కరస్వామి, కృష్ణస్వామి దంపతులతో పాటు కీర్తిశేషులు కొండా భానుమూర్తి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సదస్సును విజయవంతం చేయాలి

నల్లబెల్లి, జనవరి 18, ప్రభాతవార్త

ఈ నెల 20న విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టిన సదస్సును విజయవంతం చైర్ పర్సన్ తిరుమల్‌రావు, నర్సంపేట డీఈ ఎస్.సదానందం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని సబ్‌స్టేషన్ పరిధిలో 20వ తేదిన ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ వినియోగదారుల సదస్సు కొనసాగుతుందని ఇందులో విద్యుత్ పునరుద్దరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను మార్చడం నూతన సర్వీసుల మంజూరి, అదనపు లోడ్ క్రమబద్దీకరణ, సర్వీస్ పేరు మార్పు, విద్యుత్ వాడకానికి సంబందించిన హెచ్చుతగ్గులు, బిల్లులు, కేటగిరి మార్పు సర్వీసు రద్దు, పునరుద్దరణ, పలు సమస్యలపై వినియోగదారులు రాతపూర్వకంగా ఫిర్యాదు అందజేయవచ్చని వారు సూచించారు. దీంతో విద్యుత్ వినియోగదారులకు సకాలంలో సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలతో పాటు నర్సంపేట, దుగ్గొండి, గిర్నిబావి, సంబందించిన వినియోగదారులు వినియోగించుకోవాలని వారు కోరారు.

## పంట క్షేత్రాలను సందర్శించిన జిల్లా వ్యవసాయాధికారి



పర్వతగిరి, జనవరి 18, ప్రభాతవార్త

మండలంలోని చింతనెక్కొండ, రావూరు, పర్వతగిరి మండలంలో వరి, మొక్కజొన్న క్షేత్రాలను జిల్లా వ్యవసాయాధికారి డి.ఉష, కన్సల్టెంట్ ఎన్ఎఫ్ఎస్ఎం పి.సారంగం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి సీహెచ్ కృష్ణారెడ్డి, మండల విస్తరణ అధికారి శ్రీకాంత్‌లు సందర్శించారు. వరిలో కాండం తలుచు పురుగు నివారణ, వరి కాండం తెలుచు పురుగు ఉధృతి తీసుకోవడానికి ఎకరాకు 8 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలన్నారు. ఈ లింగాకర్షణ బుట్టలలో 25- 30 మొగరెక్కల పురుగులు వారానికి గమనించినచో నష్టపరిచే స్థాయిగా పరిగణించాలన్నారు. అంతేగాక వివిధ రకాల పంటలకు సోకే పురుగులు వాటి నివారణ పద్ధతులపై రైతులకు అవగాహన పరిచారు. మెలుకువలు పాటించి వ్యవసాయం సాగు చేస్తే ఎలాంటి సమస్యలు ఉండని, ఏదైనా సమస్య వస్తే ప్రాథమిక దశలోనే వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకొచ్చి సరైన మందును ఉపయోగించాలన్నారు.

# సోషల్ మీడియా ఇంచార్జ్‌ను పరామర్శించిన శ్రీనుబాబు

కాటారం, జనవరి 18, ప్రభాతవార్త
కాంగ్రెస్ పార్టీ కాటారం మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బొడిగే శ్రీకాంత్ ప్రమాదవశాత్తు బైక్‌పై నుండి పడిపోయి తీవ్ర గాయాలు అయి భూపాలపల్లిలోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించారు. అదేవిధంగా యామన్‌పల్లి గ్రామానికి చెందిన రత్నం మల్లయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని సూచించారు. వారితో పాటు డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, కదారి విక్రమ్, పాల్గొన్నారు.






## చెకుముకి టాలెంట్ టెస్ట్ పేపర్ల అందజేత



మహముత్తారం, జనవరి 18, ప్రభాతవార్త
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 22వ తేదీన పాఠశాల స్థాయిలో జరగనున్న చెకుముకి టాలెంట్ టెస్ట్ పేపర్లు మహముత్తారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మహముత్తారం, ములుగుపల్లి, నల్లగుంట మీనాజీపేట, కేజీబివి మహముత్తారం, దొబ్బలపాడు మోడల్ పాఠశాలలకు అందజేసినట్లు మహముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు గురువారం తెలిపారు. ఈనెల 22న పరీక్షలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ ముగ్గురిని మండల స్థాయికి పంపాలని యంపిడిఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు. జనవరి 27న మండల స్థాయి, ఫిబ్రవరి 3న జిల్లాస్థాయి, ఫిబ్రవరి 9, 10, 11న రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయని వారు తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



గణపురం, జనవరి 18, ప్రభాతవార్త
మండలకేంద్రంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను టిడిపి జిల్లా నాయకులు ఆర్‌పి గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారిపై ఉన్నటువంటి ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..రాజకీయాల్లో తనదైన ముద్రవేసి ముఖ్యమంత్రిగా అనితర సాధ్యుడు అనిపించుకున్న వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి రామేశ్వర రావు, మాజీ జడ్పీటీసీ ముత్యాల రాజయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోశాల మహేష్ గౌడ్, సీనియర్ నాయకులు రామారావు, నేరేళ్ల రాజు దగాడు సమీర్ పాల్గొన్నారు.

## అద్దె భవనంలో నడుపుతున్న అంగన్వాడీ కేంద్రాల పరిశీలన

మహముత్తారం, జనవరి 18, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలంలోని ములుగు పల్లి గ్రామ పంచాయతీలో అద్దె భవ నంలో నడుపుతున్న అంగన్వాడీ కేంద్రాలను గురువారం అసిస్టెంట్ జిల్లా కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో వారివెంట సిడిపిఓ ఆర్.రాధిక, సర్పంచ్ దూలం మల్లయ్య, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



## మిర్చి రైతులు మోసపూరిత మాటలు నమ్మవద్దు

-మహదేవపూర్ వ్యవసాయాధికారి మహేష్
-మిర్చి తోటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



కాళేశ్వరం, జనవరి 18, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామంలో గురువారం మిర్చి తోటలను మండల వ్యవసాయాధికారి మహేష్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సాగు చేస్తున్న రైతులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం గుర్తించిన మందులనే వాడాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను తీసుకొని మందులు స్ప్రే చేయాలని అన్నారు. మోసపూరిత మాటలు నమ్మి వారు చెప్పే మందులు కొట్టి మోసపోవద్దని రైతులకు సూచించారు.

## ఎస్సైని కలిసిన కాంగ్రెస్ యూత్ నాయకులు



రేగొండ, జనవరి 18, ప్రభాతవార్త
నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రేగొండ ఎస్సై రవికుమార్‌ను కాంగ్రెస్ యూత్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కోటంచ ఆలయ డైరెక్టర్ గొండే సురేష్, కాంగ్రెస్ మండల యూత్ నాయకులు సురశాంతు కుమార్‌లు ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న శ్రీనుబాబు

కాటారం, జనవరి 18, ప్రభాతవార్త
కాటారం మండలంలోని గుమ్మళ్లపల్లి సర్పంచ్ కంకణాల లత-బక్కిరెడ్డి మనవడి మొదటి జన్మదిన వేడుకల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు గురువారం హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, దామెరకుంట సర్పంచ్ బాసాని రఘువీర్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మాజీ ఎంపిపి రాజనర్సు, గుమ్మళ్లపల్లి మాజీ సర్పంచ్ తాళ్ల లక్ష్మీతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేయాలి

-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్



పరకాల, జనవరి 18, ప్రభాతవార్త
జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. గురువారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వార్త దినపత్రిక 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న పరిణామాలను మానవీయ కోణంలో ఆవిష్కరించడంలో వార్త దినపత్రిక ముందుందని అన్నారు. మానవీయ కోణంలో కథనాలను అందించడం ద్వారా ప్రభుత్వ పరంగా బాధితులందరికీ సహాయం అందేలా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో జర్నలిస్టులు పనిచేయాల్సి ఉందని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో పత్రికల నిర్వహణ భాగంగా మారినప్పటికీ విలువలను దిగజార్చనీయకుండా నిజాన్ని నిర్భయంగా చాటే జర్నలిస్టులు ఉండడం అభినందనీయమన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉండే పత్రికలను ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడంలో పనిచేయాలని కోరారు. సమాజంలో పత్రికలు నాలుగో స్థంబం లాంటిదని పత్రికల నిర్వహణ భారంగా మారినప్పటికి వార్తదినపత్రిక 28వ సంవత్సరం కొనసాగడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో మునుముందుసాగాలని ఆయన సూచించారు. నిజాన్ని నిర్భయంగా వార్త దినపత్రికలో చూపడంతో ప్రజలు ఆదరణ పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, మాజీ ఎంపిపి ఒంటేరు రామ్మూర్తి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వద్దు

-మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి

పరకాల, జనవరి 18, ప్రభాతవార్త
పరకాల పురపాలక సంఘం పరిధిలో 100 శాతం ఆస్తిపన్నులు వసూలు చేయాలని కమీషనర్ శేషాంజన్‌స్వామి బిల్ కలెక్టర్లను ఆదేశించారు. గురువారం మున్సిపల్ సమావేశ మందిరంలో ఉద్యోగులతో ఆస్తిపన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. బిల్ కలెక్టర్ల వారిగా ఆస్తి పన్ను వసూళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విలీన గ్రామాల పట్టణంలోని వార్డుల్లో నూరుశాతం పన్ను వసూళ్లే లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం మరో రెండు నెలల్లో ముగియనున్నందున వసూళ్లలో వేగం పెంచాలని అన్నారు. మొండి బకాయిదారులపై ఒత్తిడి పెంచి పన్నులు వసూలు చేయాలని అన్నారు. పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని, ప్రతి బిల్ కలెక్టర్ ఇచ్చిన లక్ష్యాన్ని విధిగా చేరుకోవాలని లేనిపక్షంలో వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని కమీషనర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ గంజి వెంకటరెడ్డి, బిల్ కలెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ బాధితుల పరిహారాన్ని జాప్యం లేకుండా చూడాలి

-కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుల్లో బాధితులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం విషయంలో జాప్యం లేకుండా చూడాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో షెడ్యూల్డ్ క్యాస్ట్స్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కేసులు, వాటి పురోగతి, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన రెవిన్యూ అంశాలపై సమస్యలపై సమీక్షించారు. గత విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సమావేశంలో లేవనెత్తిన అంశాలు తీసుకున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు తెలిపిన అంశాలపై సంబంధిత అధికారులు సత్వర చర్యలు తీసుకొని పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఏభారీ, ట్రైని



ఏపీఎస్ శుభం నాగరాలే, హనుమకొండ ఆర్డీవో రమేష్, కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్, మామునూరు ఏసీపీ సతీష్‌బాబు, పరకాల ఏసీపీ కిషోర్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ ఏర్పాటుచేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 18 ప్రభాతవార్త :
కేయూ మొదటిగేటు, రెండవ గేటు వద్ద సిగ్నల్‌పాయింట్ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని మంద కొమురమ్మ కొమురయ్యసేవాసమితి (ఎంకెఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మంద శ్యామ్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏళ్లతరబడి సిగ్నల్‌పాయింట్ లేక స్పీడ్‌బ్రేకర్ లేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఇటీవల కేయూ ఉద్యోగి అమర్‌ప్రసాద్‌రెడ్డి మొదటిగేటు వద్ద ప్రమాదానికి గురైన సంఘటన తీవ్రంగా కలచివేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాం ఎంతోమంది స్పీడ్‌బ్రేకర్ లేక చిందర వందరగా వస్తు ప్రయాణీకులను వాహన సోదరులను సరైన రూట్లో ప్రయాణింప చేసేది సిగ్నల్ వ్యవస్థ, స్పీడ్ బ్రేక్స్ అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.

## ఎన్‌టిఆర్‌కు ఘన నివాళులర్పించిన అభిమానులు



ప్రభాతవార్త- కరీమాబాద్:
విశ్వవిఖ్యాత నట సార్వభౌమ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతిని పురస్కరించుకొని ఖిలావరంగల్ పెట్రోల్ పంప్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి అభిమానులు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నందమూరి బాలకృష్ణ అభిమానుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ పండ్ల పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నటసార్వభౌమ, రాజకీయాల్లో విశిష్ట సేవలందరించిన ఆయన ఆయన సేవలను గుర్తించి ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు.

## నవతెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రభాతవార్త- కరీమాబాద్:



నవతెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. అజీమ్, వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు అంబటి రాజేందర్ల ఆధ్వర్యంలో మట్టేవాడలోని ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ బోనాల కిషన్ చేతుల మీదుగా నవ తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం వరంగల్‌జిల్లాకు సంబంధించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కమిటీ 2016 దివ్యాంగుల చట్టాన్ని అమలు చేయాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి గై సతీష్, కోశాధికారి బత్తిని రాజు, అడ్డూరి వాణి, సంగి సునీత, అబ్దుల్, షబ్బీర్, కుమ్మరి శారద, వంశీ పాల్గొన్నారు.

## ది విశాల సహకార బ్యాంకులో క్యాలెండర్ ఆవిష్కరణ

ఎల్కతుర్తి ప్రభాతవార్త:
మండల కేంద్రంలో సహకార బ్యాంకులో సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ పాలకవర్గం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాలకవర్గం ఏర్పాడి నాటి నుండి 1279 మందికి వ్యవసాయ రుణాలు అందించినట్లు అన్నారు. మొత్తం 10.50.48000 రైతులకు పంటలపై రుణాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. 1,40,30,695 ఫిక్స్ డిపాజిట్ చేసామని ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శేషగిరి బ్యాంకు డైరెక్టర్లు రాజీ రెడ్డి, సమ్మయ్య, సీఈ తిరుపతి, సొసైటీ బ్యాంక్ అకౌంటెంట్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనసు చూరగొనాలి

-కలెక్టర్ సిక్తాపట్నాయక్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
నికాసైనా వార్తలు ప్రచురించి ప్రజల మనసు చూరగొనాలని హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. ప్రముఖ జాతీయ దినపత్రిక వార్త క్యాలెండర్‌ను కలెక్టర్ సిక్తాపట్నాయక్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డీపీఆర్వో లక్ష్మణ్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, టీఎస్ జాక్ చైర్మన్ తిరునహరి శేషు, వార్త హనుమకొండ ప్రతినిధి సోమిడి అంజన్‌రావు, వార్త వరంగల్ స్టాఫ్ రిపోర్టర్స్ పెరుమాండ్ల వెంకట్, కాకతీయ యూనివర్సిటి రిపోర్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములు.. దళారుల అమ్మకాలు..!?

**పట్టా భూముల ఆక్రమణ- సర్వే నెంబ 18 ఉదంతం**

**1+5 దళారుల దందా**

**మాయాలేడి అరాచకం**

పరకాల- ప్రభాతవార్త
పరకాల పురపాలక సంఘం పరిధిలోని విలీన గ్రామం రాజుపేటలోని సర్వే నెంబర్ 18లో అసలు ఏం జరుగుతోందనే కొనసాగుతోంది. అసైన్డ్ భూములపై దళారులు, రౌడీ షీటర్ల కన్ను పడింది. దీంతో 6వ వార్డు కౌన్సిలర్ పరిధిలోని ఈ ఉదాంతంపై 2021 జూన్ 4న సంబంధిత అధికారులకు స్థానిక కౌన్సిలర్ దామెర మొగిలి ఫిర్యాదు చేయడం గమనార్హం. 1+5 గురు దళారుల దందా కొనసాగుతున్న ఆ భూమాఫియాలో మాయ లేడీ ప్రధాన పాత్ర పోషించడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే ఎదురు తిరిగి ప్రశ్నిస్తే అత్యాచార నేరం మోపుతానని తహసీల్దార్ సమక్షంలోనే బెదిరించడంతో అసలైన లబ్దిదారులు సైతం భయంతో వెనుకడుగు వేశామని చెబుతున్నారు. వారి పట్టా కాగితాలను తన వద్ద ఉంచుకున్న ఆమె తండ్రి డబ్బులు డిమాండ్ చేయడంతో పట్టా భూమియే కాదా ఎప్పుడైనా పొందవచ్చని మిన్నకుండి పోయారు. 1996లో అసైన్మెంట్ భూమికి సంబంధించిన పట్టా కాగితాలు తండ్రి చనిపోయిన అనంతరం తన సొంతం చేసుకుంది. ఆ పట్టా కాగితాలతో నకిలీ పట్టాలను చేసుకుంది. తదనంతరం ఆ భూములను లక్షలాది రూపాయలకు విక్రయించడం పెట్టింది. ఈ క్రమంలో అసలు పట్టాలు వచ్చిన లబ్దిదారులు ఆమె వద్దకు వెళ్లి అడిగగా తన వద్దకు వ్తే అత్యాచారం కేసు పెడతానని అరాచకానికి పూనుకుంది. ఆమె ఆకృత్యాలపై ఫిర్యాదులు అందుకున్న మున్సిపల్ కమీషనర్ తహసీల్దార్, పోలీసులు గాని ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల లబ్దిదారులు విమర్శిస్తున్నారు. అసైన్డ్ భూములు ఆక్రమిస్తే రెవిన్యూ అధికారులు పోలీసుల సహకారంతో స్వాధీనం చేసుకొని లబ్దిదారులకు అందించాలని చర్యలు తీ ముడుచుకుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరవకపోతే వారి అరాచకాలు మితిమీరి పోయేలా ఉన్నాయని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## గురుకుల ప్రవేశపరీక్షలపై ఉపాధ్యాయురాలి ప్రచారం



హన్మకొండ, జనవరి 18 ప్రభాతవార్త :
ఉమ్మడి జిల్లాలో 2024–25విద్యాసంవత్స రానికి గాను 5వ తరగతి ప్రవేశ పరీక్ష అవగాహన కార్యక్రమంలో భాగంగా వరంగల్ అర్బన్ జిల్లా ధర్మసాగర్ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల హింది ఉపాధ్యాయులు మాడిశెట్టి సుధ, ప్రిన్సిపల్ డి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి విద్యారాణి ఆదేశాలతో హన్మకొండ పద్మాక్షీ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా 2023–24సంవత్సరంలో నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఈనెల 20తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు చేసుకున్న వారికి ఫిబ్రవరి 11న పరీక్ష ఉంటుందన్నారు. జిల్లాకేంద్రంలో పరీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈసందర్భంగా గురుకుల పాఠశాలలో కల్పించే వసతులు, విద్యా ప్రమాణాలు,క్రీడలు తదితర అంశాలపై తల్లిదండ్రులకు వివరించారు.

## ఈనెల 23నుంచి కేయూ బీటెక్ మూడవ సెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 18 ప్రభాతవార్త :
కేయూ పరిధిలోని బిటెక్ మూడో సెమిస్టర్ పరీక్షలు ఈనెల 23నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలు జనవరి 23, 25, 27,29, 31, ఫిబ్రవరి 2, 5తేదీలలో మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరుగుతాయని, మిగతా వివరాలకు కేయూ వెబ్‌సైట్‌లో చూడగలరని అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ సిహెచ్.రాధిక తెలిపారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యలపై అవగాహన

ఎల్కతుర్తి ప్రభాతవార్త:
మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో విద్యుత్ చైర్పర్సన్ తిరుమల రావు మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగదారులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు కమలాపూర్ మండల కేంద్రంలోని 33/11కేవీ సబ్‌స్టేషన్ కార్యాలయంలో ఈనెల 19వ తేదీన విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు చేస్తున్నట్లు కె.తిరుమలరావు చైర్పర్సన్(ఎఫ్ఎపి), సిజిఆర్ఎఫ్–1 టీఎస్ఎన్‌పీడీసీఎల్ వరంగల్ ఒక ప్రకటనలో తెలిపారు. య్య పరిష్కారానికి విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా ఫిర్యాదులు అందించవచ్చు అని సమావేశంలో వారు తెలిపారు.

# అడవిరంగాపురంలో వికాసిత్ భారత్ కార్యక్రమం

**కేంద్రం పథకాలు వినియోగించుకోవాలి**
**డిప్యూటీ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అధికారి రఘువంశీ**
**అసిస్టెంట్ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అధికారి విపి బాల**



**ములుగు, జనవరి 18, ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అధికారి రఘువంశీ, అసిస్టెంట్ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అధికారి విపి బాల అన్నారు. వెంకటాపూర్ మండలంలోని అడవిరంగాపూర్ గ్రామపంచాయతీ అవరణలో సర్పంచ్ మేకల మహేందర్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ సంకల్ప యాత్రను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ఆయూష్మన్ భారత్, అటల్ పెన్షన్ యోజన, కిసాన్ క్రికెట్ కార్డులు, ఉజ్వల గ్యాస్, భారత్ ముద్ర తదితర పథకాలు అందుబాటులోకి వచ్చాయని అమలవుతున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ అల్లం అప్పయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డా. పవన్ కుమార్, డా. సి.హెచ్ శ్రీకాంత్, ఎల్.డి.ఎం రాజ్‌కుమార్, శ్రీనివాస్, గ్యాస్ జిల్లా డీలర్లు రాజేందర్ రెడ్డి, భిక్షపతి, ప్రవీణ్, బ్యాంకు మేనేజర్లు, ఏపీఎం, ఏఎన్ఎం, ఆరోగ్య మిత్రలు సాదా రవీందర్, కొండ రమేష్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.




## మంత్రి సీతక్కకు పుష్పగుచ్ఛం ఇచ్చి

**అభిమానం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు**

**వెంకటాపూర్, జనవరి 18, ప్రభాతవార్త :**


పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెంకటాపూర్ (భూపాలపల్లి) మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి గురువారం రాగా కాంగ్రేస్ పార్టీ మైనార్టీ సెల్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ సుకూర్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రేస్ నాయకులు సీతక్కను కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు మామిండ్ల రాజు, మట్టి కిశోర్, గట్టు మహేందర్, దబ్బెడ తిరుపతి, రత్నం రవి, రత్నం నిర్మల, మామిండ్ల భాగ్యలక్ష్మి, ఓంకార్, దుమ్మాల సురేష్, గుండగాని శ్రీనివాస్, జనగాం సొడలి, పైతరి శ్రీను, చెప్పాలి రఘు, ఆకుల కేశవులు, కుమార్, తిరుపతి, చిరంజీవి గౌడ సంఘం అధ్యక్షులు పెరుమళ్ల నవీన్, ఉపాధ్యక్షులు గట్టు బాబు, వడ్లకొండ నాగరాజు, జనగాం పోచయ్య, తుమ్మల సురేష్, చెరుకు రాజు, ముక్కెర రాజు, దబ్బెడ పైడి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన మంత్రి సీతక్క

**ములుగు, జనవరి 18, ప్రభాతవార్త :**


ములుగు మండలంలోని శ్రీనగర్ నుండి ఏసు నగర్ వరకు రూ. 5 కోట్లతో బీటీ రోడ్డు మంజూరు కాగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క గురువారం రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లోనే ప్రదర్శనలు

**ఇన్‌స్పైర్ మనక్ నమూన అప్‌లోడ్ గడువు 27**
**జిల్లా నుంచి 122ఎగ్జిబిట్స్‌ల ఎంపిక**

**ప్రభాతవార్త, వరంగల్ :**
పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల ఆలోచనలకు పదనుపెట్టి భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ ఏటా 'ఇన్‌స్పైర్ మనక్' పోటీలు నిర్వహిస్తుంది. 2022-23 ఏడాదికి సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. జాతీయస్థాయిలో ఉత్తమ ఆలోచనలను ఎంపిక చేసి విద్యార్థుల ఖాతాల్లో రూ.10వేల చొప్పున జమ చేశారు. ఇక జిల్లా స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేయాల్సి ఉంది. గత నవంబర్‌లో పోటీలు జరగాల్సి ఉండగా ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడ్డాయి. సమయభావంతో ఈసారి ఇన్‌లైన్‌లో ప్రదర్శనలు ఇవ్వాలని ఆదేశాలు అందాయి. నిజానికి ఈనెల 18లోగా విద్యార్థులు ఆన్‌లైన్‌లో నమూనాలు అప్‌లోడ్ చేయాల్సి ఉంది. చాలా మంది అప్‌లోడ్ చేయకపోవడంతో ఈనెల 27వ తేదీ వరకు గడువు పెంచారు.

**రూ. 10వేలు ఖాతాల్లో జమ**

వైజ్ఞానికి ప్రదర్శనలో పాల్గొనేందుకు ఏటా చాలా మంది విద్యార్థులు పోటీ పడుతున్నారు. టీచర్ల సహకారంతో నూతన ఎగ్జిబిట్స్ రూపొందిస్తున్నారు. ఎగ్జిబిట్స్ నమూన అవసరమైన సామగ్రి ఇతల అవసరాల కోసం రూ. 10వేలు విద్యార్థి ఖాతలో జమచేస్తారు. ఈ డబ్బుతో ఎగ్జిబిట్స్‌ను తయారు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు.

**ముగ్గురు న్యాయ నిర్ణేతలు**

ఆన్‌లైన్ పోటీల్లో ఉత్తమ ఎగ్జిబిట్‌లను ఎంపికకు ముగ్గురు సభ్యుల బృందం పర్యవేక్షిస్తుంది. జాతీయ ఆవిష్కరణ సంస్థ(నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్) నుంచి ఒకరు, జిల్లాకు చెందిన ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు నాయ్యనిర్ణేతలుగా వ్యవహరిస్తారు. ప్రతి నమూనకు పది చొప్పున మార్కులుండగా ప్రతిభ ఆధారంగా కేటాయించనున్నారు. ప్రతి జిల్లాలో ఎంపికైన ఎగ్జిబిట్స్‌లలో పది శాతం మంది విద్యార్థులను రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక చేయాల్సి ఉంటుంది.

27వ తేదీ వరకు అప్‌లోడ్ చేయొచ్చు : డాక్టర్ కె.శ్రీనివాస్, వరంగల్ జిల్లా సైన్స్ ఆఫీసర్

ఇన్‌స్పైర్ మనక్‌లో ఎంపికైన విద్యార్థుల ఎగ్జిబిట్స్‌లను ఈనెల 18వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించాం. కానీ, ఈ గడువు 27వ తేదీ వరకు పెంచాం. ఇప్పటి వరకు దాదాపు 100 ఎగ్జిబిట్స్ మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.

## బాలల సంరక్షణ ధ్యేయంగా పనిచయాలి

**- కలెక్టర్ సిక్తాపట్నాయక్**



**ప్రభాతవార్త- సుబేదారి:**
బాలల సంరక్షణ ధ్యేయంగా పనిచేసి బాలల స్నేహపూర్వక జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం రోజున జిల్లా కలెక్టర్ చాంబర్‌లో తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు రూపొందించిన 2024 సంవత్సర క్యాలెండర్‌ను తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అధ్యక్షతన కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## దాసాంజనేయస్వామి దేవాలయంలో స్వచ్ఛత కార్యక్రమం



**ప్రభాతవార్త- సుబేదారి:**
అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయాలు, పుణ్యక్షేత్రాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలనే ప్రధాని నరేంద్రమోడి గారి పిలుపు మేరకు హనుమాన్ నగర్ శ్రీదాసాంజనేయస్వామి ఆలయంలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, బిజెపి నాయకులు స్వచ్ఛ తీర్థ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పరిసరాల్ని ఊడ్చి తన చేతులతో చెత్తను ఎత్తివేసారు. నీటితో ఆలయ పరిసరాలను కడిగారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్‌రెడ్డి, దేశిని సదానందంగౌడ్, కొండి జితేందర్‌రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు కురిమిండ్ల సదానందం, శనిగరపు విజయ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ఎంఈఎస్ఏ క్యాలండర్‌లు ఆవిష్కరించిన మంత్రి సీతక్క



**తాడ్వాయి, జనవరి 18, ప్రభాతవార్త :**
టిఎస్ఎంఈఎస్ఏ ములుగు జిల్లా క్యాలెండర్‌ను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క మేడారంలో బుధవారం సాయంత్రం ఆవిష్కరించారు. స్టేట్ సెక్రటరీ ఎమ్డీ. సర్వర్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్డీ. మక్బుల్ పాషా, జిల్లా ప్రసిడెంట్ ఎమ్డీ. హమీద్, అసోసియేట్ అధ్యక్షులు నయిమోద్దీన్, కోశాధికారి ఎస్డీ. సాదిక్, ఉపాధ్యక్షులు ఎమ్డీ. పాషా, జాయింట్ సెక్రటరీ ఎమ్డీ ఖిర్మాణి తదితరులు పాల్గొన్నారు.

## కేబిఆర్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క

**ములుగు, జనవరి 18, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేబిఆర్ రెస్టారెంట్ (కత్తెరపల్లి భాస్కర్ ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ దాబా) ను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క బుధవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బాదం ప్రవీణ్, ఆరె విజేందర్, బొచ్చు సమ్మయ్య, ఆరె సమ్మయ్య, సీసీ అన్నవరం రవికాంత్, చింతనిప్పుల బిక్షపతి, ఆరె రాజు, ఆరె రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ ఎన్టీఆర్‌కు ఘన నివాళులు



మల్లాపూర్ - ప్రభాతవార్త :
తెలుగు చలన చిత్ర స్థాయిని ప్రపంచానికి చాటి చెప్పి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో నిలబెట్టి రాజకీయాలను ప్రతి సామాన్యుడికి అందించి బడుగు బలహీన వర్గాలకు, బీసి, ఎస్సి, ఎస్టిలను రాజకీయాలలో ఉన్నత స్థానంలో ఉంచి నూతన రాజకీయ పథకాలకు ఒరవడి సృష్టించిన ఘనుడు నందమూరి తారక రామారావు అని తెలుగు దేశం పార్టీ శ్రేణులు తెలిపారు. స్వర్గీయ నందమూరి తారకరామరావు 28వ వర్ధంతిని పురస్కరించుకుని మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామంలో టిడిపి మండలాధ్యక్షుడు ఎండి.సాదుల్లా ఆధ్వర్యంలో గురువారం ఘన నివాళులర్పించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రూ.2కే కిలో బియ్యం, సగం ధరకే జనతా వస్త్రాలు, గూడు లేని వారికి గూడు కల్పించిన ఏకైక నాయకుడు నందమూరి తారకరామారావు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు శ్రీనివాస్‌బాబు, మెట్‌పల్లి మండలాధ్యక్షుడు జెర్రి పోతుల చందు, పోతని సత్యం, మచ్చలక్ష్మీపతి, ఏనుగు లింగారెడ్డి, ఏనుగు పద్మ, ముస్కు రాజగంగు, కట్కం మల్లయ్య, నర్సయ్య, కొత్తపల్లి శ్రీనివాస్, కట్కం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాల బిల్లులు చెల్లించాలి

**బిల్లుల చెల్లింపు జాప్యంపై సర్పంచ్‌ల గగ్గోలు**

**గంభీరావుపేట మండల సర్వసభ్య సమావేశం**




గంభీరావుపేట, ప్రభాతవార్త:
పంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల బిల్లులు చెల్లించాలని పలు గ్రామాల సర్పంచ్‌లు గగ్గోలు పెట్టారు. గురువారం గంభీరావుపేట మండల పరిషత్ అధ్యక్షురాలు వంగ కరుణ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మరో పది రోజుల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తుండి పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామాలలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల బిల్లులు ఇప్పటివరకు చెల్లించలేదని సర్పంచ్‌లు ఆవేదన వక్తంచేశారు. బిల్లులు చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోళ్లమద్ది, నర్మాల గ్రామాల సర్పంచ్‌లు ఏనుగు మహేష్ ఎడబోయిన రాజులు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు లక్ష రూపాయాల వరకు ఖర్చు జరిగితే ఉపాధిహామి పథకం కింద కేవలం రూ. 30వేలు మాత్రమే చెల్లించారని మిగతా డబ్బు తాము వెచ్చించి ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నెలలు గడుస్తున్న రావల్సిన బిల్లులు చెల్లించలేదని తక్షణం బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నర్మాల ప్రాజెక్టు పెద్దతూం నుండి కొత్తపల్లి అక్కపల్లి చెరువు వరకు రూ. 2లక్షలతో కాలువ మరమ్మత్తులు నిర్వహించి మూడేళ్ళు కావస్తున్న నేటివరకు బిల్లులు చెల్లించలేదని సర్పంచ్ మహేష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇరిగేషన్ అధికారులను బిల్లులు చెల్లించాలని కోరారు. పలు గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని ఆ కొద్ది నీళ్ల వచ్చిన మురికిగా వస్తున్నాయని అధికారుల తీరుపై సర్పంచ్‌లు మండిపడ్డారు. ఇప్పుడే ఈ పరిస్థితి ఎదురవుతుంటే నిండు వేసవి మార్చి, ఏప్రిల్ మాసాలలో ఏ విధంగా ఉంటుందోనని రాజుపేట గ్రామ సర్పంచ్ అల్లె సత్యం ఆందోళన వ్యక్తంచేశారు. అధిక లోడ్‌తో ట్రాన్స్‌ఫార్మర్లు తరుచూ కాలిపోతున్నాయని పలువురు సభ్యులు వాపోగా ట్రాన్స్‌ఫార్మర్లపై అదనపు అక్రమ కనేక్షన్ల మూలంగా ట్రాన్స్‌ఫార్మర్లపై అదనపు భారంపడి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని, రైతులు అక్రమ కనేక్షన్లను లిగలైజు చేసుకోవాలని సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు కోరారు. ఎంతో కష్టపడి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పిస్తే 88 మంది విద్యార్థులున్న కోళ్లమద్ది పాఠశాలలో ఇరువురు ఉపాధ్యాయులు మాత్రమే పని చేస్తున్నారని విద్యార్థులు ఏలా చదువుకునేదని సర్పంచ్ మహేష్ అధికారులను ప్రశ్నించారు. డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయున్ని నియమించాలని కోరారు. ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను నియమిస్తే కాని ఉపాధ్యాయుల కొరత తీరే అవకాశముందని మండల విద్యాధికారి ఈ సందర్భంగా వెల్లడించారు. మండలంలో నెలకొన్న పలు సమస్యలపై సభ్యులు ఏకరువు పెట్టారు, సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ రాజశేఖర్, వైస్ ఎంపీపీ లత, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్, ఇరిగేషన్ డీఇ నర్సింగ్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇలు సాయి, రాజేందర్ వినయ్, అనిల్, వైద్యాధికారి సృజన్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులపై బీజేపీ బీఆర్ఎస్‌ల మొసలి కన్నీరు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్**



గంభీరావుపేట, ప్రభాతవార్త:
సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ చేనేత కార్మికులపై ఎంపీ బండి సంజయ్‌కుమార్, మాజీ మంత్రి కెటిఆర్‌లు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ ఆరోపించారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఐదు సంవత్సరాల ఎంపీగా బండి సంజయ్ ఏనాడైన ప్రాంత సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ చేనేత కార్మికుల పట్ల నియోజకవర్గ ఎంపీగా సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లి ఏమి ఒరుగబెట్టారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతుండడంతో కార్మికులు గుర్తుకు వస్తుండడం ప్రజలు గ్రహిస్తున్నారని వచ్చే ఎన్నికలలో ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మొన్నటి వరకు మంత్రిగా ఉన్న కెటిఆర్ చేనేత కార్మికులను చెల్లించాల్సిన రూ. 200కోట్ల పై బడి బకాయిలు చెల్లించపోయి నేడు చేనేత కార్మికులను ఆదుకో వాలని ప్రభుత్వాన్ని కోరడం సిగ్గుచేటన్నారు. ఇకపోతే ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కెటిఆర్ ఐదేళ్ల సర్పంచ్‌ల పదవికాలంలో వారిని ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని ఎద్దెవ చేశారు. పంచాయతీలకు నిధులు లేక చేసిన అప్పులు తీర్చలేక రాష్ట్రంలో పలువురు సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్న విషయం అప్పుడే మర్చిపోయారని గుర్తుచేశారు. అధికారంలో ఉన్న నాడు గుర్తుకు రాని సర్పంచ్‌లు యాల రాంచంద్రారెడ్డి, నాయకులు ఒరుగంటి నర్సింలు, దమ్మగారి శ్రీనివాస్, ఎడబోయిన ప్రభాకర్, మల్యాల రాజువీర్, గోపగారి లక్ష్మీనారాయణగౌడ్, యెల్లే బాబురావు, యెల్లే బాలకృష్ణ, పంతం సురేష్, గంగి స్వామి, జంగం రాజు, ఏదుల్, గుడికాడి కుమార్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అమ్మక్కపేటలో స్థల పరిశీలన



ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట శివారులోని సర్వే నెంబర్ 40లో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం కొరకు ప్రతిపాదించిన స్థలాన్ని మెట్‌పల్లి ఆర్డీఓ దూలం మధు గురువారం పరిశీలించారు. ఇట్టి సర్వే నెంబర్ 40లో ఉన్న 10ఎకరాల విస్తీర్ణంలో గల భూమిని పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రసాద్, గిర్దావర్ రమేష్, సర్వేయర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో దరఖాస్తుల స్వీకరణ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :
ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి నవీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా 6వ తరగతిలో 100సీట్లు, 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మిగిలిన సీట్లకు ఫిబ్రవరి 22లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ఏప్రిల్ 7వ తేదిన ప్రవేశపరీక్ష నిర్వహించనుండగా ఇట్టి సదావకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## జ్ఞానోదయ కళాశాల ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్ర




మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాల, పిజీ కళాశాల వారి ఆధ్వర్యంలో డిగ్రీ ఫైనల్ విద్యార్థిని విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్రకై గురువారం బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల నుండి విద్యార్థిని విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్ర ప్రతి సంవత్సరం ఉంటుందని విజ్ఞాన విహారయాత్ర ద్వారా విద్యార్థులకు ఎన్నో విషయాలపై అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగి ఎస్ఐగా అశోక్ బాధ్యతల స్వీకరణ

రుద్రంగి ప్రభాతవార్త :
రుద్రంగి మండల ఎస్ఐగా ఎస్.అశోక్ గురువారం పోలీస్ స్టేషలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ రాజేష్ జిల్లాకు బదిలీకాగా చందుర్తిలో ఎస్ఐగా విధులు నిర్వహించిన ఎస్ఐ ఎస్.అశోక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్.అశోక్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

# అభివృద్ధిపై పోరాటం ప్రారంభమైంది, మీరంతా నా వెంట ఉండాలి

**-ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్**




కురవి,జనవరి18,(ప్రభాతవార్త)

డోర్నకల్ నియోజకవర్గంలో అభివృద్ధిపై ఇప్పుడే నా పోరాటం ప్రారంభమైందని మీరంతా నా వెంట ఉండాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. గురువారం స్థానిక సిపిఐ కార్యా లయంలో సిపిఐ నాయకులు నల్లు సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు స్వేచ్ఛ కోరుకున్నారని అందుకే నన్ను గెలిపించారన్నారు. విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించాలని అప్పుడే నవసమాజం నిర్మాణ మవుతుందన్నారు. నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కృషిచేశారని వారందరిని కంటికి రెప్పలా కాపాడు కుంటానన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందేలా కృషిచేస్తా నన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం ఎలా అయితే పనిచేశారో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా యుద్ధసైని కుల్లా పని చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్య క్షుడు అంబటి వీర భద్ర రావు, నారా యణ రాజేందర్ కుమార్, బాల గాని శ్రీనివాస్‌గౌడ్, రాచంద్రు నాయక్, ఎర్ర నాగేశ్వర్ రావు, వీరన్న, వీర భద్రం, పలువురు కాంగ్రెస్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# 'వార్త' కథనానికి స్పందించిన కమిషనర్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి18,(ప్రభాతవార్త)



మహబూ బాబాద్ మున్సి పాలిటి పరిధిలోని నెహ్రూ సెంటర్‌లోని పత్తి పాక రోడ్డులో రాజకీయ పార్టీకి చెందిన ఫ్లెక్సీతో ఇనుప బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విషయాన్ని వార్త పత్రికలో ప్రచురించడంతో స్పందించిన మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి వివరించి అట్టి బోర్డును గురువారం తొలగించారు. బోర్డు తొలగించడంతో వాహనదారులు, స్థానికులు, రిక్షా కార్మి కులు అక్కడ రిక్షాలు నిలుపుకునేందుకు సులువుగా ఉంటుందని, అదే విధంగా వాహనదారులకు కూడా ప్రయాణానికి ఆటంకం లేకుండా ఉంటు ందని, స్థానిక ప్రజలు, వాహనదారులు, రిక్షా కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

# కార్మికశాఖ కార్యాలయాన్ని తనిఖీ చేసిన లేబర్ కమీషనర్



నర్సంపేట, జనవరి 18, (ప్రభాతవార్త)

నర్సంపేట సహాయ కార్మిక శాఖ కార్యాలయంలో ఉన్న పలు సమస్యలపై భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి అనుబంధ టీఎస్‌బీ వోసీడబ్ల్యు జిల్లా కార్యదర్శి గోవర్ధన్ మియాపురం ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్‌లో వరంగల్ జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు. ఇట్టి విషయమై నర్సంపేట సహాయ కార్మిక అధికారిపై విచారణ జరపవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కార్మిక కమీషనర్(డిసీఎస్) రమేష్ బాబుకు దరఖాస్తులు పెండిం గ్‌లో ఉండటం, అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉండకపోవడంతో నర్సంపేట కార్యాలయాన్ని తనిఖీ చేసి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కార్మిక సంఘం నాయకులతో మాట్లాడి ఇకపై కార్మికులు చేసుకున్న దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోవర్ధన్, మీయపురం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేషం, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ నాయ కులు బుర్రి అంజ నేయులు, బీఎస్‌పీ నుండి బుర్రి సాగర్, కొమ్ములు, ప్రైవేటు ఎలక్ట్రీషియన్ సంఘం అధ్యక్షులు బూరగాని సారయ్య, కోదాటి మోహన్, చేరాల గోవర్ధన్, విశ్వకర్మ సంఘం నుండి అలుగోజు వెంకట నారాయణ, కల్వచెర్ల సుధాకర్, వడ్డెర సంఘం నుండి బొంత రవి, కార్మికులు పాల్గొన్నారు.

## 23వరకు పదోవతరగతి
# ఎన్ఆర్ఎస్ గడువు

మహబూబాబాద్‌రూరల్, (ప్రభాతవార్త)



ఈ నెల 23వరకు పదోవతరగతి ఎన్ఆర్ఎస్ కరెక్షన్ గడువు ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇప్పటి వరకు సబ్‌మిట్ చేసిన ఎన్ఆర్ఎస్ విషయంలో ఏమైనా తప్పులు ఉన్నట్లైతే విద్యార్థికి సంబం ధించినవి గాని, మీడియం, సబ్జెక్టుల విషయంలో గాని ఉన్నట్లైతే యుడైస్ ద్వారా కరెక్షన్ చేసుకొని స్క్రీన్‌షాట్ తీసుకొని తర్వాత సంబంధిత పిఎన్ఆర్ ప్రింట్ చేసుకొని కరెక్షన్‌ను రెడ్‌పెన్‌తో కరెక్షన్ చేసి ఎంఈవో సంతకం చేసి జిల్లా కార్యాల యంలో ఈ నెల 23లోగా ఇవ్వాలని ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులకు సూచించారు. పూర్తి వివరాలకు ఎసిజిఈ మందుల శ్రీరాము లును సంప్రదించాలని కోరారు.

# మంత్రి సీతక్కకు ములుగు పంచాయతీ పాలకమండలి సన్మానం

ములుగు, జనవరి 18, (ప్రభాతవార్త) :

ములుగు గ్రామపంచాయతీ పాలకమండలి గ్రామ సర్పంచ్ బండారి నిర్మల హరినాథం ఆధ్వర్యంలో గురువారం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ను ములుగు పంచాయతీ ఆవరణలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. శ్రీజ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొదట సన్మాన కార్యక్రమానికి హాజరైన మంత్రి దనసరి అనసూయ సీతక్కను, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిలకు వేద పండితులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం సర్పంచ్ నిర్మల హరినాథం ఆధ్వర్యంలో పాలకమండలి







సీతక్కను శాలువాతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో ప్రతి కుటుంబంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు. ములుగును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళతానని, జిల్లాలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో మోడల్ మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, శిథిలావస్థలో ఉన్న బస్టాండ్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుతానని ఆమె పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుండి మంత్రిగా సీతక్క ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా ఉన్నారని అన్నారు. క్లిష్ట పరిస్థితిలో సైతం నేను ఉన్నానని ఎంతో మందికి అండగా ఉన్నారని స్థానిక ఎమ్మెల్యే మంత్రిగా ఉండటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఒ ప్రసూన రాణి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డిఎల్‌పిఒ స్వరూప రాణి, ఉప సర్పంచ్ వంగ సుమలత, పంచాయతీ పాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

మరిపెడ,జనవరి18,(ప్రభాతవార్త)




మరిపెడ మున్సి పాలిటి కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్, డైరీలను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌కు ఉందన్నారు. ఈ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. సిపిఎస్ రద్దు జరిగే విధంగా కృషిచేస్తానన్నారు. ఈ కార్య క్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనచారి, మరిపెడ అధ్యక్ష,కార్యదర్శులు సిహెచ్.ప్రభాకర్, గోవర్ధన్, కోశాధికారి శ్యామ్, మంగు, మంగిలాల్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అద్దం వలె మెరుస్తున్న హైవే రోడ్డు పనులు

**-రోడ్డు వెడల్పుతో ప్రయాణికులకు సులువుగా ప్రయాణం**
**-ముమ్మరంగా సాగుతున్న రోలింగ్ చదును**
**-తాడ్వాయిలో పెరిగిన ప్రయాణికుల రాకపోకలు**
**-ఐవే ట్రాఫిక్ వలెనే రోడ్డు పనుల నిర్వాకం**
**-మేడారం జాతర లోపే కావాలని మంత్రి సీతక్క ఆదేశం**

మేడారం, (ప్రభాతవార్త) :

ప్రయాణికుల సౌకర్యం కోసం ప్రభుత్వం చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు అద్దం వలే మెరుస్తున్నాయి. మండల కేంద్రమైన తాడ్వాయిలో శతాబ్దాల కాలంగా రోడ్డు విస్తరణ చేపట్టలేదు. ఎట్టకేలకు నేషనల్ హైవే ద్వారా కోట్లాది రూపాయలను మంజూరు చేశారు. ఎప్పుడో కావాల్సిన రోడ్డు విస్తరణ ఆలస్యం అయిందనే ఆరోపణలు వస్తున్నాయి. మండల కేంద్రంలో ప్రయాణికులు రాకపోకలతో రోడ్డు రద్దీగా ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సంబంధిత శాఖ ఆదేశించింది. పనులు ఆలస్యం చేయవద్దని మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో నెల నుండి రోడ్డు పనులు ప్రారంభించి ముమ్మరంగా చేస్తున్నారు. రోడ్డు పొడవు, వెడల్పులను కొలతలు కొలిచి బేరీలు వేశారు. దాని ప్రకారంగా సైడ్ కాల్వలను ఇరువైపులా నిర్మిస్తున్నారు.



**-ముమ్మరంగా వన్‌సైడ్ పనులు**

తాడ్వాయిలో నడుస్తున్న పనులు మాత్రం వన్‌సైడ్ మాత్రమే సాగుతున్నాయి. రోడ్డు వెడల్పు కందకాల్లో చిప్స్ పోసి రోలర్‌తో రోలింగ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా కెనరా బ్యాంకు నుండి సహాకారం సంఘం ద్వారా ఇటువైపు నుండి నీళ్ళ పెద్ద బావి అవతల వరకు సైడ్ కాల్వ పనులు చేస్తున్నారు. పనులు ఈ వారం రోజులుగా ముమ్మరంగా చేయడం చేస్తున్నారు. సైడ్ కాల్వ పనులు చేసినట్లుగానే రోడ్డు పనులు ముమ్మరం చేస్తే సౌకర్యంగా ఉంటుందనేది స్థానికులు అంటున్నారు. తొందరగా పనులు పూర్తి



చేసినట్లు అయితే జాతరకు కూడా ట్రాఫిక్ రద్దీ లేకుండా ఉంటుంది.

**-మేడారం జాతరలోపే పూర్తయ్యేనా ?**

రోడ్డు విస్తరణ పనులు మేడారం జాతరలోపే పూర్తి అయ్యేనా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. జనవరిలోనే పూర్తి కావాల్సి ఉంది. కానీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా పనులు నిలిచాయి. నెల రోజులకేమో మళ్ళీ ప్రారంభించడం జరిగింది. భక్తుల రాక బాగా పెరిగింది. ప్రయాణికులకు ఉపయోగపడేనా .. అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. ఈ జాతర లోపలే పూర్తి అయితే మేడారానికి ట్రాఫిక్ సమస్య పరిష్కరించబడుతుందని అధికారులు భావిస్తున్నారు.

# నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు

**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**
**వరంగల్ పరిధిలో పలు సిసి రోడ్డుల పరిశీలన**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

టెండర్ నిబంధనలకు లోబడి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే అభివృద్ధి పనుల బిల్లులు చెల్లింపులు చేస్తామని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బల్దియా పరిధి వరంగల్ ప్రాంతంలోని ఫోర్ట్ రోడ్డు ప్రాంతంలోని విద్యా నగర్ కాలనీ బృందావన్ పబ్లిక్ స్కూల్ వద్ద రంగశాయిపేటలోని శ్రీసాయి నగర్, నాగేంద్ర నగర్ ఫేజ్ 2 ప్రాంతం, కరీమాబాద్ బండివారి వీధి, ఉర్సు వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లోని



కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన సిసి రోడ్లకు చెందిన బిల్లుల చెల్లిపు కోసం కమిషనర్ గురు వారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీ లించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టెండర్ నిబం ధనలకు లోబడి అభివృద్ధి పనులను చేప ట్టాలని, నాణ్యతా ప్రమాణాల్లో నిబ్బదత లేకుంటే బిల్లులో కోత విధించడం జరుగుతుందని, కాలనీల్లో పర్యటించే క్రమంలో రంగశాయిపేట ప్రాంతంలో రోడ్డుపై గృహ నిర్మాణ వ్యర్థలను ఉంచిన యాజమానికి పెనాల్టీ విధించా లని, నాగేంద్ర నగర్ కాలనీతో పాటు నగరంలో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఉన్నాయా అనేది నిశితంగా పరిశీ లించాలని, అలాగే పొడిచెత్తను కాల్చ డానికి వీలు లేదని కమిషనర్ అధి కారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజేష్, ఈఈ శ్రీనివాస్, డిఇ రవి కిరణ్, శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, ఏఈలు మోజామిల్, హబీబ్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# 'వార్త' 2024 క్యాలెండర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు

*నడకూడ,ప్రభాతవార్త:*



'వార్త' 2024 క్యాలెండర్‌ను కాంగ్రేస్ పార్టీ నడికూడ మండల నాయకులు పరకాలలోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్‌గౌడ్,సీనియర్ నాయకులు పర్నెం మల్లారెడ్డి,వివిధ గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొని వార్తా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న వాస్తవాలను వార్తల రూపంలో ప్రజలకు తెలియజేసేది కేవలం పత్రికలు మాత్రమే అని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా ఉంటూ మంచి కథనాలను ప్రజలకు అందిస్తున్న 'వార్త' పత్రికను వారు అభినందించారు.ఈ కార్య క్రమంలో నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్,పార్టీ సీనియర్ నాయ కుడు పర్నెం మల్లారెడ్డి,వెంకటేశ్వర్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు యార రఘు,సర్వాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మనోహర్ స్వామి, నడికూడ మండల మైనార్టీ జనరల్ సెక్రెటరి అజిత్,నాయకులు బొట్ల అరవింద్, కోడారి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వార్త దినపత్రిక 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

పత్రికా రంగంలో విలువలో కూడిన వార్తలను అందిస్తూ ఓ ప్రత్యేకమైన స్థానాన్ని సొంతం చేసుకుని నిరంతరం సమాజ శ్రేయస్సు కోసం శ్రమిస్తూ వార్తలతో అవినీతిని ప్రతిఘటిస్తూ





రాజకీయాలకు అతీతంగా సమాజాన్ని ప్రభావితం చేసే అంశాలను ప్రజలకు ఎప్పటికప్పుడు వార్తల రూపంలో చేరవేస్తున్న ఏకైక పత్రి వార్త తెలుగు జాతీయ దిన పత్రిక అని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ కొనియాడారు. 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త జాతీయ తెలుగు దిన పత్రిక యాజమాన్యానికి, అలాగే ఆర్.ఎం జి.వెంకటరత్నం, చీఫ్ బ్యూరో వెంకట నర్స య్యలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి, మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు మోత్కూరి రాజయ్య, వార్త జర్నలిస్టు ఈద శ్రీనాథ్, బత్తుల వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# శానిటేషన్ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

*జనగామ టౌన్, జనవరి 18 ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలోని పలు ఏరియా లలో జిల్లా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ శాని టేషన్ పనులను పరిశీ లించారు. గురు వారం పట్టణం లోని బస్టాండ్ ఏరియా, హైదరా బాద్ రోడ్డులోని సురక్ష హాస్పటల్ ఏరియా, హనుమ కొండ రోడ్డులోని జలజా వాటర్‌ప్లాంట్ పరిస రాలలోని ప్రధాన మురుగు కాలువలు, స్లాబ్ కల్వర్టులను పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని కల్వర్టుల కింద ఉన్న షీల్టలను తొల గించాలని తెలిపారు. ఆధునాతన పద్ధతులలో కల్వర్టులను శుభ్రం చేసేందుకు పరి కాలను సమీకరించాలని సూచించారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు వెంకన్న

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

ఆసియాలోనే అతిపెద్ద జాతరైన సమ్మక్క, సారలమ్మన జాతర ఫిబ్రవరి నెలలో ప్రారంభం కానున్న నేపథ్యంలో గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు రవిచంద్ర ఆదేశాల మేరకు ఆయన సోదరుడు వద్దిరాజు వెంకన్న గురువారం రాష్ట్ర మంత్రి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మేడారంలోని సమ్మక్క, సారలమ్మ గద్దెల పరిధిలో ఉన్న గ్రానైట్ మర్మతులు చేయిం చడంతో పాటు ఆల యం వెలుపల నుండి అమ్మవార్ల గద్దెల వరకు పూల పందిరికి శాశ్వత దాతలుగా ఉన్న గాయత్రి గ్రానైట్స్ అధినేతలు



వద్దిరాజు రవిచంద్ర బ్రదర్స్ ఈసారి కూడా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా సుమారు రూ.15 లక్షలతో ప్రారంభి ంచనున్న పనుల గురించి మంత్రి సీతక్కతో చర్చిం చారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు శ్రీనివాస్, కమిటీ సభ్యులు, అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

# కానరాని నిఘా నేత్రాలు

**- ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయని కెమెరాలు**
**- ఎవరు వస్తున్నారో? వెళ్తున్నారో? తెలియని పరిస్థితి**
**- కనీస చర్యలు చేపట్టని అధికారులు**

*పరకాల- ప్రభాతవార్త*

పరకాల పట్టణంలోని పోలీస్ స్టేషన్‌కు తప్ప మొగతా ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిఘా నేత్రాలు కనిపించడం లేదు. అధికారులు ప్రభుత్వ కార్యా లయాల లోపల, బయట ఎక్కడ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయలేదు. కార్యా లయాల్లో ఎంతో విలువైన రికార్డులు ఉండగా, వీటికి రక్షణ లేకుండా పోయిందని పలువురు ఆరో పిస్తున్నారు. పట్టణంలో రోడ్డు పక్కనే ఎండిడివో, తహ సీల్దార్ కార్యాలయం, పశు వైద్యశాల, వ్యవసాయశాఖ, ఐకేపీ కార్యా లయాన్ని ఒకే కూడ లిలో ఉన్నాయి. వీటన్నింటికి అధికారులు, ప్రజాప్రతినిదులు, నాయ కులు, ప్రజలు రాకపోకల కోసం గేట్ ఏర్పాటు చేశారు. ఈ గేట్ ఎప్పుడు తెరిచే ఉంటుంది. రాత్రివేళల్లో కూడా అధికారులు పట్టింపు లేకపోవడంతో సిబ్బంది నిర్లక్ష్యంతో గేట్ వేయడం లేదు. గత మూడేళ్ల క్రితం ఎంపిడివో కార్యా లయంలోని విలువైన కలప, ఇనుప సామాగ్రి చోరికి గురైంది. పోలీసులు కేసు నమోదు చేసి, దీనిపై ప్రత్యేక నిఘా ఉంచారు. కానీ ఆ తర్వాత నుంచి పట్టింపు లేకుండా గాలికి వదిలేశారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై మండల అధి కారులు ఏమాత్రం దృష్టి సారిం చడం లేదు. ప్రభుత్వ కార్యా లయాల ఆవర ణంలో సీసీ కెమె రాలు లేక పోవడంతో అపరిచిత వ్యక్తులు నిత్యం రాకపోకలు చేస్తు న్నారు. కొన్ని ఒక్కొడే మధ్యం, చిందు, అసాం ఘీక కార్యక లాపాలకు పాల్పడు తున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి కార్యా లాలపై పర్య వేక్షణ చేయాలని స్థానికులు కోరు తున్నారు.



**ఇతర కార్యాలయాలు సైతం....**

మండల కేంద్రంలోని ఐదు కార్యాలయాలే కాకుండా మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్‌వో), విద్యుత్ సబ్‌స్టేషన్‌లకు నిఘా నేత్రాలు కరు వయ్యాయి. కార్యాలయాల వద్ద కనీస భద్రత చర్యలు కూడా తీసుకోవడం లేదు. ఏదైనా జరగరాని ఘటన జరిగితే ఎవరికి బాధ్యత అని స్థానికులు సిబ్బంది ప్రశ్నిస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటు నమోదు చేసుకోవాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 18 ప్రభాతవార్త :*



2020, సెప్టెంబరు 1వరకు ఏదైనా డిగ్రీ పాసైన గ్రాడ్యుయేట్స్ అందరూ రాబోయే వరంగల్, ఖమ్మం నల్గొండ పట్టభద్రులు ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో ఓటు వేయాలంటే మీ ఓటు నమోదు చేసుకోవాలని గురువారం యూనివర్శిటీ కామర్స్ విభాగంలో డాక్టర్ మాదాసి కనకయ్య ఆధ్వర్యంలో దరఖాస్తు ఫారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, కేయూ అసిస్టెంట్ ప్రొ.డాక్టర్ చిర్ర రాజు మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 2020, నవంబరు 1లోపు ఏదైనా డిగ్రీ, ఇంజనీరింగ్ డిగ్రీ, డిప్లమా పూర్తిచేసిన న్యాయవాదులు, డాక్టర్లు, అధ్యా పకులు, ఉద్యోగస్తులు నిరుద్యోగులు అందరూ ఆన్‌లైన్‌లో గానీ ఆఫ్‌లైన్‌లోగానీ తమ ఓటు నమోదు చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. గతంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఓటు ఉన్నా మరల తిరిగి నమోదు చేయాలని రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ వికాస్‌రాజ్ నోటిఫికేషన్‌లో తెలుపడం జరిగిందని, ఇది గమనించాలన్నారు. కార్యక్రమంలో కేయూ కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొ.డా.ఫణీందర్, డా.సునీత, డా.మయూరి, డా.సోమశేఖర్, డా.శ్రీనివాస్, డా.గిరిప్రసాద్ పాల్గొన్నారు.

జనగామ వార్త



# క్రికెట్ విజేతలకు బహుమతుల అందజేత

*లింగాలఘణపురం, జనవరి 18 ప్రభాతవార్త :*

లింగాలఘణపురం మండలంలో రాబోయే రోజుల్లో గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహంగా మెగా టోర్నమెంట్ నిర్వహిస్తామని బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి తెలిపారు. లింగాలఘణపురం మండలకేంద్రంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా స్థానిక యువత మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి మొదటి బహుమతికి రూ.15వేలు, ద్వితీయ బహుమతికి రూ.10వేలు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో రాబోయే రోజుల్లో గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహంగా మెగా టోర్నమెంట్



నిర్వహిస్తామని, తన ఏకైక లక్ష్యం యువతలో ఐకమత్యం, పోటీతత్వం పెరగాలన్నదేనని తెలిపారు. యువత మంచి లక్ష్యాలను ఏర్పరచుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. మండలంలో ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలతోపాటుగా నేను ఒక యువ నాయకుడిగా గ్రంథాలయాలు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశానని, మండలకేంద్రంలో కూడా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మల్లం శ్రీశైలం, మండలసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దూసరి గణపతి, స్థానిక సర్పంచ్ సాదం మనోహర్, ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశ్, కాటంకుమారస్వామి, గ్రామ ఉపసర్పంచ్ కవిత వెంకటేశ్, డైరెక్టర్ వేముల కృష్ణారెడ్డి, ఎడ్లరాజు, అంతగల్ల రాంచందర్, ఉప్పల మధు, జంపన్న, ఋషిగంపల ఆంజనేయులు, వట్టిపల్లి సంపత్, హరికృష్ణ, కుంటినర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు

*పాలకుర్తి, జనవరి 18 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో టీడీపీ అధ్యక్షులు ల్యాబ్ వెంకన్న ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎన్‌టీఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం ఎల్లయ్య, పసులాది ఉపేందర్, గుగులోతు రమేష్, రాంరెడ్డి, బయన్న భిక్షపతి, శ్రీను, యాకన్న, గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ఖాళీ సీట్లకోసం దరఖాస్తుల ఆహ్వానం

*రఘునాథపల్లి, జనవరి 18 ప్రభాతవార్త :*



మండలంలోని వెల్ది మోడల్‌స్కూల్ 2024-25విద్యాసంవత్సరానికి గాను పాఠశాలలో ఖాళీ సీట్ల భర్తీకోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వాసం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 8వ తరగతి ప్రవేశం నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థులకు రూ.125, ఓసీలకు రూ.200 అడ్మిషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, ఫిబ్రవరి 22వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు ఏప్రిల్ 7న 8వ తరగతి ఉదయం 10గంటల నుంచి 12గంటలవరకు 7నుంచి 10వ తరగతి వరకు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పరీక్షలు ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9247222045 సెల్‌నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఆర్వీఎం ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

*బచ్చన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త :*

మండలంలోని పోచన్నపేట గ్రామంలో ఆర్‌వీఎం ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని బచ్చన్నపేట ఎస్ఐ కె.సతీష్ ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ అనారోగ్యసమస్యలను నివృత్తిచేస్తు డాక్టర్లు సంయుక్త మధురిమ, అద్వైత, ప్రభాష్, ప్రణీత్, ప్రీతమ్ 300మందికిపైగా ప్రజలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఆపరేషన్ అవసరమైన వారిని బస్సుద్వారా శుక్రవారం తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ ఎం.లక్ష్మణ్, మార్కెటింగ్ సిబ్బంది, గణేష్‌రెడ్డి, సర్పంచ్ గట్టు మంజుల, ఎంపీటీసీ అరుణ ఐలయ్య, ఉపసర్పంచ్ జూల క్రిష్టయ్య, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వివిధ పార్టీల అధ్యక్షులు సద్దిసోమిరెడ్డి, మహేందర్‌రెడ్డి, సిద్దారెడినడ, మల్లేశ్, జి.రవీందర్‌రెడ్డి, గణేష్, రవీంద్రచారి, నరసింహులు,రాజు, సాంబయ్య, మల్లాచారి పాల్గొన్నారు.



## నేటి జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

*జనగామ టౌన్, జనవరి 18 ప్రభాతవార్త :*




కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ ఈనెల 19న(శుక్రవారం) జరిగే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని సీఐటీయు జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. గురువారం జనగామ జిల్లా సీపీఎం కార్యాలయంలో సీఐటీయు జనగామ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు( సీఐటీయు, తెలంగాణ రైతుసంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం) ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్, తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందునాయక్‌తోపాటు జిల్లా ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం గత పదేళ్లుగా అనుసరించిన విధానాల మూలంగా దేశం దివాల తీసిందని ఆరోపించారు. బీజేపీ అనుసరిస్తున్న రైతు కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26నుంచి ఫిబ్రవరి 16వరకు వివిధ రూపాలలో బీజేపీ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడుతామన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 19న జరిగే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పోలీసు బలగాలతో భారీ కవాతు

*బచ్చన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండలకేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి గోపాల్‌నగర్ చౌరస్తా బచ్చన్నపేట చౌరస్తా వరకు ఆర్‌పీఎఫ్ బలగాలతో పోలీసులు గురువారం భారీ కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి తగాదాలు, గొడవలకు పోకూడదని సూచించారు. శాంతియుత వాతావరణం కల్పించడానికి పోలీసుశాఖ కృషిచేస్తుందన్నారు. పోలీసులు కేంద్ర బలగాలు ఎప్పటికీ ప్రజలకు రక్షణ కవచంలా ఉంటాయని తెలిపేందుకే పోలీసుశాఖ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్ టీపీ బాగెలన, అసిస్టెంట్ కమాండెంటన స్వప్నిల్ పవార్, సీఐ సాయిరాం, ఎస్ఐలు కంకల సతీష్; నరేష్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఆరాధ్య దైవం స్వర్గీయ ఎన్‌టీఆర్



*రఘునాథపల్లి, జనవరి 18 ప్రభాతవార్త :*

తెలుగుజాతి ఆరాధ్య దైవం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని టీడీపీ మండల అధ్యక్షులు బొక్క చంద్రబాబు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్‌టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా రఘునాథపల్లి మండలకేంద్రంలో మండలపార్టీ అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు అండగా ఉంటూ సమాజంలో అనేక రుగ్మతలను రూపుమాపి స్త్రీలకు ఆర్థిక, సామాజిక స్వేచ్ఛను కల్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.రాబోయే రోజులలో టీడీపీ పార్టీకి పూర్వ వైభవం తీసుకరావడానికి ప్రజలు, కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల మల్లేశ్, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి ఉమ్మగోని నర్సయ్య, జహంగీర్, సీనియర్ నాయకులు అద్దూరి శ్రీనివాస్, పన్నాల శ్రీనివాస్, కాదునూరి మధుసూదన్, గండికోట యాదగిరి, ఎండి.అఫ్జల్, మకీర్త వెంకటేశ్, చాతల రవి పాల్గొన్నారు.

## టీఎస్‌యుటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

*బచ్చన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలశాఖ ఆధ్వర్యంలో టీఎస్‌యుటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బచ్చన్నపేట తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, డీవీఎల్ఎన్.మూర్తి చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండలశాఖ అధ్యక్షులు మాడిశెట్టి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి గుండె కనకయ్య, జిల్లా కార్యదర్శి మదూరి వెంకటేశ్వర్లు, మండల బాధ్యులు కె.నరసింహారావు, మహేష్, సంజయ్, నాగేంద్ర, వీర్యనాయక్, శ్రీనివాస్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# నందమూరి తారకరామారావు సేవలు చిరస్మరణీయం

**నర్సంపేట, జనవరి 18, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని అంగడి సెంటర్‌లోని ఎంటిఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అడువ నర్సింగరావు, మహబూబాబాద్ పార్లమెంట్ జనరల్ సెక్రటరీ వేములపల్లి సూర్యప్రకాష్, మహబూబాబాద్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు మోతే సంపత్‌రెడ్డిల ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల ప్రెసిడెంట్ కొక్కు జంపయ్య, ఎండీ నాజర్, కొర్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టి రామారావు వర్ధంతి వేడుకలు చెన్నారావుపేటలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు అల్లాడి వెంకటనారాయణ, గొడిశాల స్వామి, అడువ అశోక్‌ల ఆధ్వర్యం ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన యొక్క సేవలు చేసిన అభివృద్ధిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూత్రపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో..**

ఖానాపురం మండల కేంద్రంలో ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి సందర్భంగా నందమూరి





అభిమానులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు జాతికి ఎన్‌టిఆర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష రావు, సూర్యప్రకాష్, సురేష్, దేవినేని వేణు కృష్ణ, మచ్చిక అశోక్, బోడ పూలు, విజయ్, చెలసాని రాముతో పాటు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**-గ్రామీణ సిఐ కిషన్**

**నల్లబెల్లి, జనవరి 18, ప్రభాతవార్త**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికి తెలియకుండా గోప్యంగా ఉంచుకోవాలని గ్రామీణ సిఐ పి.కిషన్ పేర్కొన్నారు. మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో వరంగల్ పోలీస్ కమీషనరేట్ అంబర్‌కిషోర్‌ఝా ఆదేశానుసారం పోలీసు కళాబృందంచే రోడ్డు ప్రమాదాలు, డాయల్ 100, బాల్య వివాహాలు, సీసీ కెమెరాలు, గుట్కా గంజాయి, డ్రగ్స్ వల్ల జరిగే పరిణామాలపై స్థానిక సర్పంచ్ మేకల లక్ష్మి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామీణ సిఐ కిషన్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు, చెడు సావాసాలు చేయకుండా సమాజంలో మంచి పేరు సాధించేవిధంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. బాల్యవివాహ నిర్మూళన మనందరి బాధ్యతని ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే తప్పనిసరిగా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మత్తు పదార్థాలు, పానియాల వల్ల యువకుల జీవితాలు నాశనం అవ్వడం బాదాకరమన్నారు. మూడ నమ్మకాలను నమ్మి ఎవరు మోసపోవద్దని ఆయన సూచించారు. వృద్ధులైన తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తే ఎంతటి వారిపై అయినా చట్టరిత్య కఠినంగా చర్య తీసుకోవడం తప్పదన్నారు. సైబర్ నేరాలు, జరుగుతున్న తరుణంలో ఏ వ్యక్తికి సైతం వ్యక్తిగత సమాచారాన్ని తెలియజయకుండా జాగ్రత్తపడాలన్నారు. గ్రామాలలో జరిగే గొడవలు, దొంగతనాలు నిర్మూళించేందుకు సీసీ కెమెరాలు ఆయా కూడలిలలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు



ఎదురైనట్లయితే వెంటనే 100కు డయల్ చేసి తక్షణ రక్షణతో పాటు న్యాయం పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ సైనాల నగేష్, పోలీస్ సిబ్బంది, జాగృతి కళాబృందం ఇంచార్జి ఏఎస్‌ఐ నాగమణి, సభ్యుల విలియమ్స్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, నారాయణ, విక్రమార్జ్, చిరంజీవిలు పాల్గొన్నారు. కళాబృందం చేసిన విన్యాసాలు, నాట్యాలు, మ్యాజిక్ కార్యక్రమం గ్రామస్తులను ఆకర్షించింది. గ్రామస్తులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమం కోసం గీతబంధు పథకం ప్రకటించాలి

**ఖానాపురం, జనవరి 18, ప్రభాతవార్త**

గీత కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు మాదిరిగా గీత బంధు పథకం ప్రకటించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మొకుదెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిగె మల్లేషంగౌడ్ డిమాండ్ చేశారు. నూతన సంవత్సరం 2024 మోకుదెబ్బ క్యాలెండర్‌ను మోకుదెబ్బ ఖానాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం బుదరావుపేట ఎంపిటిసి బిక్కి లింగమ్మ- మురళీగౌడ్, మోకు దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేశంగౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు గీత కార్పొరేషన్‌కు పాలకవర్గాన్ని నియమించి రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.



గీత కార్మికులకు అడ్డంకిగా ఉన్న మెడికల్ బోర్డు ఎత్తి వేయాలన్నారు. నిర్మల్ జిల్లా మామడ మండలం కోరిటికల్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త ఏలేటి లింగారెడ్డి బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి ప్రభాకర్‌గౌడ్‌పై అభ్యంతరకర పోస్టులు పెట్టడం సరికాదన్నారు. గీత వృతిదారులంటే అగ్రకులస్తులకు ఏహ్యాబావం కలగడం బాదాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అనుచిత వాఖ్యలు చేసిన లింగారెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ మండల కమిటీ అధ్యక్షులు మేర్గు గంగాధర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిగె మల్లేషంగౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి తండం రమేష్‌గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి కల్లెపు వెంకటనారాయణగౌడ్, మండల అధికార ప్రతినిధి మంజుల, సంజీవగౌడ్, ఉపాధ్యక్షులు మక్కా పెద్ద వెంకన్నగౌడ్, ఆకుల ఉపేందర్‌గౌడ్, నేరేళ్ల విష్ణుగౌడ్, సహాయ కార్యదర్శులు బొమ్మగాని నవీన్‌గౌడ్, మేర్గు రవీందర్‌గౌడ్, మోకు దెబ్బ మండల యూత్ అధ్యక్షులు గుండ్లపల్లి విజయ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మక్కా లింగయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్‌యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక





**నల్లబెల్లి, జనవరి 18, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల టిఎస్‌యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని ఆ సంఘం జిల్లా కోశాధికారి సయ్యద్ అబ్దుల్‌రవూఫ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రత్యేక కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, పండితులు, పీఈటీలను అప్‌గ్రేడ్ చేయాలని ఆయన కోరారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను డీఏ బకాయిలను వెంటనే మంజూరి చేయడంతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సంబంధిత సంఘ మండల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. మండల అధ్యక్షునిగా మేడపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాంపెల్లి రాజయ్యను ప్రధాన కార్యదర్శిగా ఎడవెల్లి రాజిరెడ్డిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఉపాధ్యక్షులుగా నల్లెల యాదగిరి, మహిళా అధ్యక్షురాలుగా కనుకుల భారతి, కోశాధికారిగా ఎండి.రాయబోస్, కార్యదర్శులుగా మాదూరి అశోక్, సబ్బీర్ అలీలను ఎన్నుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఏర్పడ్డ కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించడం జరిగిందన్నారు. ఈ ఎన్నిక పట్ల సహకరించిన జిల్లా కార్యవర్గ సభ్యులకు నూతన కమిటి కృతజ్ఞతలు తెలియజేసింది.

# నర్సంపేట వార్త

## వననర్సరీలలో పదివేల మొక్కలను పెంచాలి

**దుగ్గొండి, జనవరి 18, ప్రభాతవార్త**



గ్రామంలో వన నర్సరీలో మొక్కలను పెంచాలని డిఆర్‌డీవో ఏపీడీ వసుమతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి సిబ్బందికి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన సేవకులు వన నర్సరీలో ఒక్క మొక్క చావకుండా చూసుకోవాలన్నారు. రాభోయే వర్షాకాలంలో ప్రతి రైతుకు మొక్కలు అందేవిధంగా చేయాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే మొక్కలను భాగా పెంచాలన్నారు. గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పనులు వేగవంతం చేయాలన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీకి పనులు కల్పిస్తామన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వలసలు నివారించి ఉపాధిహామిలో కూలీలుగా పనులు చేయాలన్నారు. వన నర్సరీలో అన్ని రకాల మొక్కలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం సుజాత, ఎంపిడివో కృష్ణప్రసాద్, ఏపీవో శ్రీనివాస్, సురేష్, ఈసీ రాజు, టీఏలు రాజు, మౌనిక, భద్రునాయక్, పంచాయతీ కార్యదర్శులు, వైనాల రాజు, రాజేంద్రప్రసాద్, రమేష్, ప్రవీణ్‌కుమార్, కొండాయిల్‌రెడ్డి, శివకుమార్, పులి రఘుపతి, సతీష్, దిలీప్, దేవేందర్, అనిల్, శశిధర్, రాజశేఖర్, రమేష్, కావ్య, సరిత, స్రవంతి, వాణి, ఎస్‌కే.యాస్మిన్, ఎండి. రజియా, ఫీల్డ్ అసిస్టెంట్లు బాలునాయక్, సుమలత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

**దుగ్గొండి, జనవరి 18, ప్రభాతవార్త**



గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎంపిడివో కృష్ణప్రసాద్ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రణాళికతో పనులు చేసుకోవాలన్నారు. ప్రజలు ఐక్యమత్యంతో గ్రామాల అభివృద్ధి జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, డాక్టర్ కిరణ్‌రాజ్, రామ్మోహన్, బాలాజీ, ఏపీఎం రాజ్‌కుమార్, శ్రీనివాస్, ఎంపిటిసిలు మామునూరి సుమన్, మోర్తాల రాజు, బండి జగన్నాథం, రవి, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల సాధనకు పాటుపడుతాం

**దుగ్గొండి, జనవరి 18, ప్రభాతవార్త**



ఉపాధ్యాయులు సమస్యల సాధనకు నిరంతరం పాటుపడు తామని పిఆర్‌టి యు టిఎస్ రాష్ట్ర అద్యక్షులు శ్రీపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మిపురం జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పాఠశాలను భలోపేతం చేసేవిధంగా శ్రమించాలన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం పాటుపడాలన్నారు. ఉపాధ్యాయులకు సంబందించిన పలు విధాల సందేహాలకు వివరణ ఇవ్వడం జరిగిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల సాధన ప్రణాళికను వివరించడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షున్ని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కోలిండియా పోటీలు ప్రారంభం

భూపాలపల్లి, జనవరి18, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో కోలిండియా ఇంటర్ కంపనీ హాకీ టోర్నమెంట్‌లు జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు, సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికే శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరు కాగా స్కాట్స్ అండ్ గైడ్స్ కలర్ పార్టి ఘన స్వాగతం పలికగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఒలంపిక్ పతాకావిష్కరణ చేసి హాకీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. గెలుపు ఓటములు సహజం అని ఆటలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత వహిస్తూ జాగ్రత్తగా క్రీడలను ప్రదర్శించి వారి నైపుణ్యంను ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ బసవయ్య, జీఎం సిపిపి జక్కం రమేష్, గుర్తింపు సంఘం కేంద్ర కమిటి కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, ఐఎన్‌టియుసి సంఘం నాయకులు పోగుల ధర్మపురి, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, స్పోర్ట్స్ అధికారి కిరణ్‌కుమార్, అన్ని ఏరియాలకు చెందిన స్పోర్ట్స్ సూపర్‌వైజర్‌లు, ఆయా రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు హాజరయ్యారు.








## వికలాంగులకు స్కూల్ బ్యాగ్‌ల పంపిణి

భూపాలపల్లి, జనవరి18, ప్రభాతవార్త



భూపాలపల్లి ఐఎన్‌టియుసి నాయకులు గడిపె చక్రపాణి పెద్ద కుమారుడు పుట్టినరోజును పురస్కరించుకొని పట్టణంలోని చెవిటి, మూగ వికలాంగుల విద్యార్థులకు గురువారం స్కూల్ బ్యాగులు తదితర సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు వాటర్ బాటిల్స్, ఇతర వస్తువులను పంపిణి చేశారు. ఐఎన్‌టియుసి నాయకులు బత్తుల హరినాథ్, బండి శ్రీనివాస్, కొచ్చేర్ల రవికుమార్, రఘునాథ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, సాయిక్రిష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



భూపాలపల్లి, జనవరి18, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో 2024 డైరీని గురువారం ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అన్నదాన ట్రస్ట్ సభ్యులు, కౌన్సిలర్‌లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చుక్కారామయ్య ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయం



పాలకుర్తి, జనవరి 18 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలం గూడూరులో డాక్టర్ చుక్కారామయ్య ఫౌండేషన్ అధ్యక్షులు మాచర్ల పల్లయ్య ఆధ్వర్యంలో గురువారం ఇటీవల అకాలమరణం చెందిన గూడూరు గ్రామానికిచెందిన జ్యోతి సోమక్క కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా నర్సింగాపురం తండావాసి భూక్య అమ్రు కుటుంబాన్ని దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికిచెందిన దుండిగ ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ఒక్కో కుటుంబానికి 50కేజీల బియ్యం ఫౌండేషన్ తరపున అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అనుముల మహేందర్, కొండపర్తి విష్ణు, బెల్లి దేవేందర్, పూజారి ఉమేష్, డా.గుగ్గిళ్ల ప్రేమ్‌కుమార్, మంద సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భూసార వృద్ధికి సహజ ఎరువులు వాడాలి

తరిగొప్పుల, జనవరి 18 ప్రభాతవార్త :



దేశ్‌పాండే స్వచ్ఛంద సేవాసంస్థ ఐపీ కోఆర్డినేటర్ మహేష్, పియు మేనేజర్ నరేష్ సమక్షంలో గురువారం బయోచారు విధానం తయారుచేశారు. ఈసందర్భంగా ఐపీ కోఆర్డినేటర్ మహేష్ మాట్లాడుతూ రైతులు భూసార విధానం బయోచారు గురించి వివరిస్తూ పత్తిపంట తొలగించుకొని పూర్తిగా తగలబెట్టకుండా బూడిద కాకుండా బొగ్గుగా కాల్చుకుని దానితోపాటు సహజ ఎరువుల కలిపి భూమిలో వేసి కలియదున్నాలని, బయోచారు వల్ల భూమిలో ఆర్గానిక్ కార్బన్ శాతాన్ని పెంచుకొని భూమిలో ఉన్నటువంటి పోషకాలను నిల్వ ఉంచుకుని ఆ మొక్కకు అవసరమైనప్పుడు అందించే మైక్రోబ్స్ పోషకాలను అందిస్తుందని, మైక్రోబ్స్ అనేవి భూమికి, పంటకు పర్యావరణానికి దోహద పడుతాయని, అనంతరం బయోచారు విధానం తయారుచేసి చూపించారు. కోఆర్డినేటర్ సాగర్, అల్లంరాజు, మహేష్, పరుశరాములు, రాకేష్, ప్రేమలత, స్వాతి, రజని, మౌనిక, గ్రామంలోని బీసీఐ రైతులు, కోఫార్మర్లు, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## హస్టల్స్‌లో వంట చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

**-వంట కుక్ వర్క్‌షాపులో ప్రిన్సిపాల్ ఎం.దేవదాస్**

భద్రాచలం, ప్రభాతవార్త :

ప్రభుత్వ గిరిజన గురుకుల జూనియర్, డిగ్రీ, మినీ గురుకులం, ఈఎంఆర్ఎస్ఎస్‌లలో పనిచేస్తున్న వంట కుక్‌లు ఆయా పాఠశాలలు, కళాశాలల హాస్టల్స్‌లో వంటలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు సూచించారు. గిరిజన గురుకుల సెక్రటరి ఆదేశాల మేరకు, ఆర్‌సిఓటీ వెంకటేశ్వరరాజు పర్యవేక్షణలో భద్రాచలం గిరిజన గురుకులంలో ఆయా విద్యా సంస్థలకు సంబంధించిన వంట కుక్‌ల వర్క్‌షాప్ గురువారం జరిగింది. ఈ సందర్భంగా వర్క్‌షాపులో ప్రిన్సిపల్ పాల్గొని ప్రసంగించారు. వంటగదిని వంట చేయడానికి ముందు శుభ్రపరిచిన తరువాత వంట ప్రారంభించాలని తెలిపారు ఎప్పుడు ఉతికినా, శుభ్రమైన బట్టలతనే ధరించాలని పేర్కొన్నారు. అదేవిధంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వంట కుక్ ట్రైనీలు జే.నాగరాజు, ఎం.భద్రు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టీఆర్ వర్ధంతి వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టీ.రామారావు 28వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామంలోని టీడీపీ జెండా దిమ్మ వద్ద ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి కొమరం దామోదర్‌రావు మాట్లాడుతూ .. భూలోకంలో నీరు, నిప్పు, గాలి, ఆకాశం ఉన్నంత వరకు ఎన్‌టీఆర్ పేరు చిరస్థాయిగా ఉంటుందని, పేద వర్గాలకు రాజకీయ అవకాశాలు ఇచ్చిన మహా వ్యక్తి అని కొనియాడారు. అనంతరం దుమ్ముగూడెం పీహెచ్‌సీలోని రోగులకు పాలు, పండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కెల్లా వేణుగోపాల్, నల్లోరి వీరాజు, కొత్తూరి ప్రవీణ్, నల్లూరి మహేష్, శ్రీనివాస్, పూనెం, భద్రయ్య, శ్యామల రఘువయ్య, కల్లూరి శివ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ సేవలు మరువలేనివి

**-ఉపసర్పంచ్ సోందే గోవింద్**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గం పహాడ్ మండలం బత్తులనగర్ గ్రామంలోని నిరుపేద విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ సేవలు మరువలేనివని కృష్ణ సాగర్ ఉపసర్పంచ్ అన్నారు. మణుగూరు మండం, బూర్గంపహాడ్ మండలంలోని కొమ్ముగూడెం, కమలాపురం, సమితి సింగారం, రైల్వే స్టేషన్, తోగ్గూడెం, సంద్రాల బోరు ఇలా అనేక గ్రామాలు వెళ్తూ, 400 మంది నిరు పేద విద్యార్థులకు దుప్పట్లు స్వెటర్లు, బొమ్మలు, సబ్బులు, పేస్ట్‌లు, పౌడర్స్, స్నాక్స్, గిఫ్ట్ పాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిథులు ఉపసర్పంచ్ సొందె గోవింద్ మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కుర్సం మోషె, పాస్టర్ అశోక్, ఇంచార్జ్ శామ్యూల్, మైపా సురేష్, కుంజ కృష్ణ, కొర్స సుబ్బరాజు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు

మహబూబాబాద్,జనవరి18,(ప్రభాతవార్త)

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 28వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని బయ్యారం మండలం గంధంపల్లి గ్రామంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు కోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ అధికారి ప్రతినిధి ప్రేమ్‌చంద్ వ్యాస్, జిల్లా నాయకులు వంకాయలపాటి రామారావులు ఎన్‌టి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్.టి రామారావు పార్టీ స్థాపించిన అనతికాలంలోనే అధికారంలోకి వచ్చిన మహనీయుడని కొనియాడారు. అటు సినీ రంగంలో, ఇటు రాజకీయ రంగంలో తనకు తానే సాటి అని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే రెండు రూపాయలకే



కెజి బియ్యం, మండల వ్యవస్థను తీసుకరావడమే కాకుండా బడుగు బలహీన వర్గాలకు పార్టీ టికెట్ ఇచ్చి వారినికూడా గెలిపించుకొని అధికారంలోకి వచ్చారన్నారు. ఆనాడు మహిళలకు పెద్దపీట వేశారని, రాజకీయం అంటే ఎంటో తెలియని రోజుల్లో అనేకమంది బలహీన వర్గాలకు పదవులు ఇచ్చిన గొప్ప మనసున్న వ్యక్తి రామారావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించి మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని పాలించాడన్నారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, శ్రీహరి, శ్రీను, చంద్రయ్య, రాంబాబు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## సంక్రాంతి ముగియడంతో తిరుగుప్రయాణంలో ప్రజల ఇక్కట్లు

మహబూబాబాద్,జనవరి18,(ప్రభాతవార్త)



సంక్రాంతి పర్వదినం సందర్భంగా గత మూడు రోజుల నుండి ఆనందోత్సవాల మధ్య గడిపిన ప్రజలు పండుగ ముగియడంతో తిరుగు ప్రయాణమయ్యారు. దీంతో మహబూబాబాద్ రైల్వేస్టేషన్, బస్టాండ్ సెంటర్‌లు ప్రయాణికులతో కిటకిటలాడాయి. గురువారం ఉదయం నుండే ప్రయాణికులు తమ తమ ఉద్యోగాల, వ్యాపారాల రీత్యా తమ కార్యాలయాలకు వెళ్లాల్సి ఉండడంతో అందరు ఒకేసారి తిరుగు ప్రయాణం అయ్యారు. స్కూల్, కళాశాలలు కూడా నేటి నుండి తెరువడంతో దీంతో ఎక్కడ చూసినా తీవ్ర రద్దీవాతావరణం నెలకొంది. మరో రెండు రోజుల వరకు ఇదే పరిస్థితి ఉండొచ్చని ప్రయాణికులు అంటున్నారు.

## గూడ్స్ రైలుకింద పడిన వ్యక్తికి గాయాలు

మహబూబాబాద్,జనవరి18,(ప్రభాతవార్త)



మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో గూడ్స్ రైలు కిందపడి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని వేంనూరు గ్రామానికి చెందిన వెంకన్న మద్యం మత్తులో రైల్వేస్టేషన్ సమీపంలోని వరంగల్ వైపు ఉన్న చివరి క్యాబిన్ వద్ద గూడ్స్ రైలు కింద పడడంతో కుడికాలు నుజునుజ్జు అయింది. అనంతరం అతని స్థానిక జనరల్ ఆసుపత్రికి తరలించారు.

# యూసుఫ్ కప్ విజేత గుంటుపల్లి భద్రాచలం

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత 16 సంవత్సరాలుగా మిత్రుని జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్నటువంటి యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో టాస్ ఓడిపోయి బ్యాటింగ్ చేసిన స్కై లెవల్ బూర్గంపహాడ్ జట్టు 15 ఓవర్లకు గాను 8 వికెట్ల నష్టానికి 129 పరుగులు చేసింది. 130 పరుగుల విజయం లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన గుంటుపల్లి ఎలెవన్ భద్రాచలం జట్టు 13.2 ఓవర్లలో 2 వికెట్ల నష్టపోయి 130 పరుగులు





చేసి విజయం సాధించి, 16వ యూసుఫ్ కప్‌ని కైవసం చేసుకుంది. 82 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచిన గుంటుపల్లి ఎలెవన్ భద్రాచలం ప్లేయర్ ప్రేమ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ప్రేమ్ భద్రాచలం, బెస్ట్ బ్యాట్స్మెన్ రాజు భద్రాచలం, బెస్ట్ బౌలర్ మంద ప్రసాద్, బెస్ట్ కీపర్ వెంకీ బూర్గంపహాడ్, బెస్ట్ ఫీల్డర్ జోంటీ బూర్గంపహాడ్, బెస్ట్ ఆల్‌రౌండర్ పండు బూర్గంపహాడ్ వ్యక్తిగత ట్రోఫీలు గెలుచుకున్నారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి బూర్గంపహాడ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇన్ని రోజులు ఇంత సక్సెస్ ఫుల్‌గా నిర్వహించిన ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ సిరిపరపు స్వప్న, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ, ట్రోఫీ స్పాన్సర్ దేగల రాజు యాదవ్, మొదటి నగదు బహుమతి ప్రదాత సొసైటీ డైరెక్టర్ బొల్లు రవికుమార్, ద్వితీయ నగదు బహుమతి ప్రదాత గుంటుపల్లి రామకృష్ణ, స్పాన్సర్స్ ముత్యాల కిషోర్, షేక్ సాదిక్, ఎండి.నజీరుద్దీన్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఎండి.సోహెల్ పాషా, గోనెల నాని, భజన సతీష్, గోనెల సర్వేశ్వరరావు, భజన ప్రసాద్, షేక్ అబ్దుల్ సలీం, కన్నబోయిన సారధి, సత్తిపండు, బబ్బు రాయుడు, శగగ కిషోర్, మంద ప్రసాద్, అనిల్ చౌదరి, నాగరాజు, క్రికెట్ క్రీడాకారులు, క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల కూలీరేట్లు పెంచాలి

గార్ల, జనవరి18 (ప్రభాతవార్త):

పెరిగిపోతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా నిత్యం పనిచేస్తున్న భవననిర్మాణ కార్మికులకు కూలిరేట్లు పెంచాలని సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కూలిరేట్లు పెంచాలని బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేస్తున్న సమ్మె గురువారానికి 5వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు బియ్యంతో పాటు నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరిగిపోతు ఆకాశానంటుతున్నాయని, ఏమికొని తినేటట్లు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులు వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి నిత్యం కూలిపనుల కోసం అడ్డమీదికి వచ్చి దొరికి దొరకని పనులు, చాలిచాలని కూలిధరలతో కుటుంబాలు గడవని పరిస్థితులతో కూలీలు ఎన్నో అవస్థలు పడుతున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీరేట్లు పెంచాలని, 45సంవత్సరాలు నిండిన ప్రతి భవననిర్మాణ కార్మికులకు పెన్షన్, ద్విచక్రవాహనాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు, మేస్త్రీలు జడశ్రీను, మౌలానామేస్త్రీ, వీరయ్య, సత్యం, లల్లూ, వెంకన్న, రవీందర్, వెంకన్న, సత్తి, ఎల్లయ్య, మాధవరావు, నాగేశ్వరావు, లాలు, ఏసు, యాదగిరి, వేణు, నాగరాజు, అక్బర్, డెక్కన్, రవి, రాజు, మహమ్మద్ నాగేశ్వరావు, బుజ్జి, చిట్టి, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.





# తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు

గార్ల, జనవరి18 (ప్రభాతవార్త):

తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు తెలుగుదేశం పార్టి వ్యవస్థాపకులు, మాజి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశంపార్టి మండల అధ్యక్షులు యలమరెడ్డి కృష్ణారెడ్డి కొనియాడారు. ఎన్‌టిఆర్ 28వ వర్ధంతిని టిడిపి పార్టి ఆధ్వర్యంలో మండలంలో ఘనంగా నిర్వహించారు. గురువారం తెలుగుదేశం పార్టి అధ్యక్షులు యలమరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఎన్‌టిఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు పేదవాడు ఆర్థికంగా, రాజకీయంగా గుర్తింపు లభించిననాడే ఆయనకు మనమిచ్చే



నిజమైన నివాలి అన్నారు. ఎక్కడ ప్రవేశ పెట్టని పథకాలను మొట్టమొదటి సారిగా ఉమ్మడి రాష్ట్రంలో నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆనాడు ఆయన రాజకీయ ప్రవేశంతోనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాధికారం దక్కిందని, సామాజిక న్యాయం తెలుగుదేశం పార్టితోనే సాధ్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా లేకున్నా ఎన్‌టిఆర్ ఆశయాల సాధనకోసం పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టి పూర్వవైభవం కోసం సమన్వయాన్ని పాటించి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టి పట్టణ అధ్యక్షులు పిడమర్తి రమేష్, జిల్లా నాయకులు కత్తిసత్యం, జిత్తు అగ్రవాల్, రామ్‌జీ, దశరథ్, బిచ్చా, సురేష్, ప్రసాద్, రాజీ, మహిళా నాయకురాలు సంపసాల మాధవి, ఖాసీంబీ, తదితరులు, ప్రముఖులు డాక్టర్ రామారావు, నర్సింహారావు, వీరన్న, తోడేటి ఐలేష్, పాల్గొన్నారు.

# ధరణి పొరపాటును సరిచేసి,న్యాయం చేయాలని వినతి

*నెల్లికుదురు, జనవరి 18, ప్రభాతవార్త*

మా స్వంత భూమిలో ఇతరులు ధరణిలో ఇతరులు పాసుబుక్కు చేసుకుని ఈ భూమి మాదే అని నోటీసులు పంపించే వరకు వచ్చిందని,తక్షనమే ధరణిలో జరిగిన పొరపాట్లను సవరించి మా భూమి మాకే చెందే విదంగా న్యాయం చేయాలని కోరుతూ మండలంలోని వెంకటాపురంనకు చెందిన రైతులు తూటి వెంకన్న,తూటి రవీందర్,విసిని నర్సయ్యలు గురువారం స్థానిక తహశీల్దార్ కోడిచింతల రాజుకు వినతిపత్రం అందచేసి పరిస్థితిని వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మాకు మండలంలోని రాజులకొత్తపెల్లి రెవిన్యు పరిధిలోని సర్వే నెం 158లో సుమారు 2ఎకరాల 08గుంటల భూమిలో 1965నుండి నేటివరకు మా కుటుంబాలే మొఖమీద ఉన్నప్పటికి,ఆమకు



మాత్రం పాసుబుక్కు లేదన్నారు.కానీ ఇటీవల వచ్చిన ధరణిలో పొరపాటిన మా భూమి పోలం శ్రీనివాస్‌రెడ్డి,పోలం సత్తిరెడ్డిలు అక్రమంగా పాసుబుక్కులు చేయించుకుని కాజేయటానికి మాకు నోటీసుల ఇచ్చి ఇటీవల ఈ భూమి మాది అంటూ సర్వే చేయిస్తామని సర్వేయర్‌ను తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ధరణిలో జరిగిన పొరపాటును సరిచేసి. మోఖా మీద పరిశీలించి మా భూమిని మాకు దక్కెలా న్యాయం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.

## తొర్రూరు వార్త

## లెక్చలర్ల అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

*నెల్లికుదురు, జనవరి 18, ప్రభాతవార్త*



గెజిటెడ్ లెక్చలర్ల అసోసియేషన్ 711 క్యాలేండర్‌ను జిల్లా కేంద్రంలో ఆవిష్కరణ 2024 చేసినట్లు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ.... తమతోపాటు జిల్లా కేంద్రంలోని జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా డిఐఈఓ సమ్మెట సత్యనారాయణ,ప్రిన్సిపాల్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు పొక్కుల సదానందం,అసోసియేషన్ కార్యదర్శి వీరేందర్‌ల చేతుల మీదుగా ఆవిష్కరణ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో టిజిఎల్‌ఏ అధ్యక్షులు నాగిరెడ్డి,నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన టిజిఎల్‌ఏ కార్యదర్శి కందికొండ బాబు,అసోసియేట్ అధ్యక్షులు దేశెట్టి యాకన్న,రామ్మూర్తి,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీటికెట్ ఇవ్వనందుకు మలమహానాడు నిరసన

*నెల్లికుదురు, జనవరి 18, ప్రభాతవార్త*



జాతీయ మాలమహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ అద్దెంకి దయాకర్‌కు కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్సీ నిరాకరించినందుకు నిరసనగా మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి గురువారం జాతీయ మాలమహానాడు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి,జిల్లా అధికార ప్రతనిధి చిట్టిమల్ల మహేష్‌తోపాటు పలువురు నాయకులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.....అద్దెంకి దయాకర్ ఎమ్మెల్సీ నిరాకరించడంలో కాంగ్రేస్ పార్టీ నిర్ణయం సరైంది కాదన్నారు. అద్దెంకి దయాకర్ కాంగ్రేస్ పార్టీకోసం కష్టపడ్తూ,నిరంతరం ప్రజల మద్యలో ఉంటూ అనునిత్యం పార్టీకి సేవలు అందిస్తున్న నాయకునికి ఎమ్మెల్సీ నిరాకరంచడం సిగ్గుచేటని,ఇప్పటికైనా పునరాలోచించి అద్దెంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ బిఫాం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకులు దాసరి ప్రకాష్,జిల్లా నాయకులు కందుకూరి వెంకటాద్రీ,బొట్టుమంచి బిక్షపతి,డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్,మండల నాయకులు పత్తి దర్గయ్య,బొడ్డు రవి,బొడ్డు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టీఆర్‌కు ఘననివాళులు అర్పించిన టీడీపీ నాయకులు

*భద్రాచలం అర్భన్, ప్రభాతవార్త :*



ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి దివంగత నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భం గా గురువారం కూనవరం రోడ్డులో గల ఎన్‌టీఆర్ విగ్రహానికి భద్రాచలం తెలుగుదేశం నాయకులు, అభిమానులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడుసుమల్లి జగదీష్, కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్, రాజారం, అబ్బినేని శ్రీనివాస్‌లు మాట్లాడుతూ .. తెలుగుజాతి ఖ్యాతిని, గౌరవాన్ని తెలుగుజాతి చరిత్రను ప్రపంచానికి తెలియజేసిన మహనీయుడు ఎన్‌టీఆర్‌ను అని కొనియాడారు. ఆయన సేవలను సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు ఎవరయ్య, చావ లక్ష్మినారాయణ, ప్రకాష్‌రావు, కాకర్ల శర్మ, రామోజీ రవికుమార్, రేపాక రాంబాబు, బోడపూడి రవి, నూతలపాటి దాసయ్య, అచ్యుతరావు, కిరీటి బత్తుల శ్రీనివాస్, పోటు వెంకటేశ్వరరావు, కొడాలి చంటి, మహిళలు, చుక్కమ్మ, మణీ, గౌతమి, రమణ, కుమారి, మేరీ తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల దేవాలయం హుండీ లెక్కింపు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయ హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు. భద్రాచలం దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. గత సంవత్సరం 17.04.2023 నుండి 18.01.2024 వరకు 276 రోజుల హుండీ ఆదాయం రూ.18,52,402లుగా ఆదాయం సమకూరింది. యూఎస్ఏ 2 డాలర్స్‌లు, మలవి 50 క్వాచాలు ఉన్నాయి. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఏఈవోలు శ్రావణ్‌కుమార్, భవాని రామకృష్ణ, సూపరింటెండెంట్‌లు నిరంజన్‌కుమార్, కత్తి శ్రీనివాస్, పర్ణశాల దేవాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిబాధిత కుటుంబానికి చేయూత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని మారాయిగూడెం గ్రామంలో బుధవారం అగ్నిప్రమాదం సంబవించి సర్వం కోల్పోయిన కారం రామకృష్ణ కుటుంబానికి పలువురు చేయూత అందించారు. సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అలాగే టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను పరామర్శించి నిత్యావసర వస్తువులు, వంట పాత్రలను అందించారు. అలాగే



మారాయిగూడెం గ్రామానికి చెందిన సమ్మక్క సారక్క దేవాలయ దేవరబాలలు సోడి శాంతమ్మ, మడకం అచ్చమ్మలు, గ్రామపెద్దలు అపకా వీర్రాజు, సలీం, రామారావు ,ధర్మయ్య, సర్పంచ్ తిరుపతిరావు, బియ్యం, కొంత ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందించారు.

## గృహహింస కేసులో

### భర్తకు 3సంవత్సరాల జైలు శిక్ష

*నర్సింహులపేట, జనవరి 18, ప్రభాతవార్త*

గృహహింస కేసులో భర్తకు 3సంవత్సరాల జైలు శిక్ష పడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై గుండ్రాతి సతీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన కొండ తేజస్వీని భర్త రమేష్‌కి వివాహమై ఇద్దరు ఆడపిల్లలు ఉండి,మగబిడ్డకోసం తన భర్త వేరోక పెండ్లి చేసుకుని మానసికంగా,శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నాడని 2014లో స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది.విచారణకు వచ్చిన సివిలన జడ్జి కోర్టులో పోలీసన సాక్షాదారాలు ప్రవేశపెట్టగా, ఏపిపి గణేషఖ అనంద్ కేసును వాదించగా సాక్షాదారాలను పరిశీలించిన జ్యూడిషల్ ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి సరిత ముద్దాచి రమేష్‌కు 3సంవత్సరాలు కారాగార శిక్ష విధించారు.సకాలంలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్ట ముద్దాయికి శిక్ష పడటంలో కృషి చేసిన కోర్టు పోలీస్‌ను,తొర్రూరు డిఎస్పీ వెంకటేశ్వరబాబు,సిఐ సత్యనారాయణ,నర్సింహులపేట ఎస్సై సతీష్‌లను అభినందించినట్లు తెలిపారు.

## జిఎంపిఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

*పెద్దవంగర,జనవరి18,ప్రభాతవార్త*

గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం నూతన క్యాలెండర్‌ను స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట తహశీల్దారు మహేందర్, సంఘం సభ్యుల సమక్షంలో గురువారం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా,మండల కార్యదర్శులు బొల్లం అశోక్, కందుల బుచ్చన్నలు మాట్లాడుతూ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రభుత్వం కొనసాగించాలన్నారు. గత ప్రభుత్వం మొదటి విడుతలో గొర్రెల పంపిణీ చేసిన గత ప్రభుత్వం రెండవ విడుత గొర్రెల కొసం డిడిలు కట్టిన వారికి ముందుగా గొర్రెలు అందజేసి అర్హులైన వారందరికి గొర్రెల పంపిణీ పూర్తి చేయాలని కోరారు. గొర్రెల పంపిణీ ద్వారా దళారులే బాగుపడుతున్నారని విమర్శించారు. కమ్యూనిటి భవనాలు నిర్మించాలని, 50ఏళ్ల నిండిన గొల్ల కుర్మలకు పించన్ అందించాలని, ప్రమాధవశాత్తు మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా కింద రూ.15లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు రాసాల సమ్మయ్య, కేశబోయిన మల్లయ్య, తోటకూరి శ్రీనివాస్, కుమ్మరి రాంమ్మూర్తి, విక్రమ్, కూకట్ల వీరన్న, కందుల యాకరాజు, ఉడుత శ్యామ్, వల్లపు కుమార్, నిమ్మల వీరన్న, మహేష్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్‌లో చేరికలు పార్టీ నిర్ణయానికి వ్యతిరేకం



**గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త**

మండలానికి చెందిన కొంతమంది ఇక్కడి నియోజకవర్గానికి సంబంధం లేకుండా వేరే నియోజకవర్గంలో అక్కడి నాయకుల సమక్షంలో పార్టీలో చేరడం పార్టీ నిర్ణయానికి వ్యతిరేకమని కాంగ్రెస్‌పార్టీ గూడూరు మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డిలు అభ్యంతరం వ్యక్తం చేసారు. ఈమేరకు గురువారం స్థానిక పార్టీ నాయకులతో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో చర్చించిన అంశాలను విలేకరులకు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ కొరకు కష్టపడిన వారితోనే పార్టీలో పని చేయించుకుంటామని, పార్టీలోకి కొత్తగా ఎవరినీ చేర్చుకోబోమని ఇటీవల పిసిసి అధ్యక్షుడు, సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టంగా చెప్పినప్పటికీ దీనికి విరుద్ధంగా గురువారం కొందరు వేరే నియోజకవర్గ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం సరైంది కాదన్నారు. స్థానిక పార్టీ నాయకులకు, ఎమ్మెల్యేకు తెలియకుండా నాయకులు పార్టీలోకి చేర్చుకోవడంపై పార్టీ పెద్దలు ఆలోచించాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. స్థానిక నాయకులను సంప్రదించకుండా పార్టీలో చేరిన వారిని తాము పార్టీ కార్యకర్తలుగా పరిగణించబోమని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, అర్రెం వీరస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చంటి స్వామి, జిల్లా మైనారిటీ కార్యదర్శి రసూల్, మండల కార్యదర్శి సూర గంగయ్య, టౌన్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్యతో పాటు మాన్‌సింగ్, సూర శ్రీను, ఆదినారాయణ, ఒర్సు రాజేందర్, నాగెల్లి వీరస్వామి, సాంబయ్య, రాములు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్‌ప్లాంటు నిర్వహణపై అవార్డు



**గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త**

మండలంలోని గాజులగట్టు గ్రామంలో బాలవికాస సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటు సక్రమ నిర్వహణకు కృషి చేస్తున్నందుకు గాను ఆ గ్రామ బాల వికాస కమిటీకి సంస్థ అవార్డు అందించింది. ఈమేరకు గురువారం ఖాజీపేట పట్టణంలో బాల వికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు బాలక్క చేతుల మీదుగా గ్రామ కమిటీ సభ్యులు షీల్డు అందుకున్నారు. నీటి శుద్ధీకరణ కార్యక్రమంలో భాగంగా బాల వికాస సహకారంతో మూడేళ్ల క్రితం గ్రామంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును విజయవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మినరల్ వాటర్‌ను అందిస్తున్నందుకు ప్రోత్సాహకంగా ఈ అవార్డు అందజేసినట్లు కమిటి ప్రతినిధులు తెలిపారు. బయటి ప్రాంతాల నుండి తమ గ్రామంలోకి ట్రాలీల ద్వారా మినరల్ వాటర్ తెచ్చి అమ్మకుండా కట్టడి చేసి తమ ప్లాంటు ద్వారా రూ.5 లకే మినరల్ వాటర్ క్యాన్ అందజేస్తున్నట్లు తెలిపారు. దీంతో ప్రతి నిత్యం ప్లాంటు ద్వారా 150 క్యాన్ల వరకు వాడకం జరుగుతున్నదన్నారు. బాల వికాస నుండి అవార్డు అందుకున్న వారిలో గ్రామ బాలవికాస కమిటీ ప్రతినిధులు నాయిని భిక్షపతి, చీర మల్లయ్య, కామగాని శ్రీధర్, చౌట చేరాలు ఉన్నారు.

# హక్కులను సద్వినియోగం చేసుకోవాలి




**కేసముద్రంరూరల్, జనవరి18, ప్రభాతవార్త**

బాలికలు తమ హక్కులను తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా సాధికారత కేంద్ర జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ అన్నారు. గురువారం మండలంలోని పెనుగొండ జెడ్పి హైస్కూల్‌లో హెచ్ఎం యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన బేటి బచావో-బేటి పడావో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలకు రక్షణ కరువైందని వారి పట్ల లింగవివక్షత చూపుతున్నారన్నారు. బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణ, బాలికల హక్కుల గురించి, హెల్ప్‌లైన్ (1098, 181, 100,1930) నెంబర్లపై వారికి అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. అనంతరం బాలికలకు శానిటరి నాప్‌స్కిన్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గురునాథం, అంజయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు, మహిళా సాధికారత స్టాఫ్ సంధ్యారాణి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# షటిల్ విజేతలకు బహుమతుల పంపిణి



**కేసముద్రం, జనవరి 18, ప్రభాతవార్త**

సంక్రాంతి ఉత్సవాలను పురస్కరించుకొని కేసముద్రం మండల కేంద్రంలో అక్కడి హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్‌లో విజేతలైన వారికి [illegible] బహుమతులు అందజేసారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రథమ బహుమతి విజేతలుగా నిలిచిన స్థానిక లక్ష్మీనగర్‌కు చెందిన కన్నెబోయిన యాకన్న, మహేందర్‌లకు ట్రోఫీతో పాటు రూ.10వేల నగదు, ద్వితీయ స్థానంలో నిలిచిన రాకేష్, శ్రీధర్‌లకు ట్రోఫీతో పాటు రూ.5వేల నగదు అందజేసారు. బహుమతి పంపిణి కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, షేక్ ఫాయిజ్‌లు మాట్లాడుతూ క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎండి సమీర్, అభి, విష్ణు, కాంగ్రెస్ నాయకులు విక్కి, అల్లం గణేష్, తోట అఖిల్, కోదండపాణి, హరికృష్ణ, యశ్వంత్ పాల్గొన్నారు.

## బస్సులను బస్టాండ్‌లోకి పంపిస్తాం

### 'వార్త' కథనానికి స్పందన

**గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త**

గూడూరులోని బస్టాండ్ ప్రాంగణంలోకి బస్సులను పంపించే విధంగా తప్పకుండా చర్యలు చేపడతామని మహబూబాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ తెలిపారు. గూడూరులో ఆర్టీసి బస్టాండ్‌ను పట్టించుకోకుండా బస్సులను రోడ్డుపైనే నిలుపుతున్న వైనంపై 'బస్టాండేమో అలా...బస్సులేమో ఇలా' అన్న శీర్షికన గురువారం 'వార్త' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. గూడూరు బస్టాండ్ ప్రాంగణం నర్సంపేట డిపో పరిధిలోకి వస్తుందని, అయితే ప్రస్తుతం బస్‌స్టేషన్‌లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, అవి పూర్తి కాగానే బస్సులను బస్టాండ్‌లోకి పంపించే దిశగా చర్యలు చేపడతామన్నారు. శివప్రసాద్ తెలిపారు.

## కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా శంకర్

**గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త**

కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ విభాగం జిల్లా జాయింట్ కన్వీనర్‌గా మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పస్తం శంకర్ నియామకమయ్యారు. ఈమేరకు గురువారం మానుకోటలో ఎమ్మెల్యే మురళీనాయక్, ఎస్సీ విభాగం చైర్మన్ గొల్లపల్లి రజనీకాంత్‌లు ఈ నియామక పత్రాన్ని శంకర్‌కు అందజేసారు. కాగా జిల్లా జాయింట్ కన్వీనర్‌గా తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులకు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## కొండ మురళి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



**గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త**

మండలానికి చెందిన పలువురు గురువారం కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు కొండ మురళి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. గూడూరుకు చెందిన పెసరి శివ, పాటిమీదిగూడెం ఉపసర్పంచ్ దామోదర్‌రెడ్డిలతో పాటు పలువురు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి కొండ మురళి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెసరి శివ మాట్లాడుతూ తమతో పాటు గూడూరుకు చెందిన బండారి యుగంధర్, దానబోయిన మధు, రాకేష్, మందుల ప్రవీణ్, ఊడుగుల మురళి, దానబోయిన రాజులు కూడా కాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త**

మండలంలోని నాయకపల్లి గ్రామానికి చెందిన బిర్రు ఉప్పలయ్య (50) బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం కూలీగా జీవనం గడుపుతున్న ఉప్పలయ్య ఈనెల 17న తన టివిఎస్ ఎక్సెల్ వాహనంపై మండలంలోని గుండెంగ గ్రామానికి వెళ్లాడు. అక్కడ తాను వెళ్లిన పని పూర్తి చేసుకొని అదే రాత్రి తిరిగి అయోధ్యాపురం గ్రామం మీదుగా తన గ్రామానికి వెళుతున్న క్రమంలో వాయిలుబంధం రోడ్డుపై వాహనం అదుపు తప్పి కింద పడిపోయాడు. ఈ సంఘటనలో ఉప్పలయ్య తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఉప్పలయ్య కొడుకు బిర్రు రాజు ధరఖాస్తు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు.

## క్రికెట్ క్రీడోత్సవాలు ప్రారంభం

**గంగారం, జనవరి 18, ప్రభాతవార్త**

గంగారం మండల కేంద్రంలో అక్కడి శ్రీచైతన్య యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడోత్సవాలను తహసిల్దార్ రాము గురువారం ప్రారంభించారు. యువతరం క్రీడా రంగంలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింత సారక్క, అటవీ అధికారి సోడే చలపతిరావు, ఉపసర్పంచ్ జెజ్జరి నర్సయ్య, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి బూర్క యాదగిరి, యూత్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జాతర పనులను త్వరగా పూర్తి చేయాలి

**మొదటి పేజి తరువాయి :**

పనులను పరిశీ లించారు. జాతర ప్రాంగణంలో భక్తుల సౌక ర్యార్థం బోరు బావికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లా డారు. భక్తుల సౌకర్యార్థం జాతరలో స్నానాల ఘట్టాల వద్ద తాత్కలిక స్నానపు గదులను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదే శించారు. పాండవుల గుట్టల నుండి జాతర వరకు వచ్చే రహదారి వర్షాల వల్ల దెబ్బతినడంతో తాత్కలిక రోడ్డు మరమ్మత్తు పనులు చేయాలని సూచి ంచారు. జగ్గయ్యపేట, తిరుమలగిరి నుండి వచ్చే రోడ్ల మరమ్మత్తులను చేయాలని అధికారులకు ఆదేశించారు. బుగులోని వెంకటేశ్వర స్వామి, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాలకు శాశ్వత అభివృద్ధి పనులను చేస్తానని హామీ ఇచ్చారు. బాగిర్థిపేట ఎక్స్‌రోడ్డు నుండి కోటంచ ఆలయం వరకు బీటి రోడ్డును మంజూరు



చేయించి త్వరలోనే పనులను ప్రారంభిస్తానని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం జాతరలో అన్ని ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేయాలని అధి కారులకు సూచించారు. ఈకార్య క్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్, మండల స్పెషల్ ఆఫీసర్ సామ్యూల్, ఎంపిడిఓ సురేందర్, తాసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిఓ రాంప్రసాద్, పిఆర్ ఏఈ సతీష్ బాబు, ఏపిఓ అలీం, సర్పంచ్ కట్ల రాణి–ముధుసూదన్, ఎంపిటీసీ గంట గోపాల్, జాతర కమిటీ ఛైర్మన్ పర్ష శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మల విజేందర్, నాయకులు వెంకటస్వామి, రమ ణారెడ్డి, పున్నం రవి, పట్టెం శంకర్, పోను గంటి బ్రహ్మం, పత్తి తిరుపతి, పల్నాటి శ్రీనివాస్, కడారి జనార్ధన్ పాల్గొన్నారు.

# ఓటునమోదు, అభ్యంతరాలకు ఫిబ్రవరి 2లోగా దరఖాస్తు చేసుకోవాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనవరి 1, 2024నాటికి 18సంవత్సరాలు వయసు నిండిన ప్రతీఒక్కరు ఓటునమోదుకు, ఓటరు నమోదుపై అభ్యంతరాలు ఉంటే ఫిబ్రవరి 2లోగా సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మూడు నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ–2024లో భాగంగా ఈనెల 6న ముసా యిదా ఓటర్ల జాబితాను జిల్లాలోని మూడు నియోజక వర్గాలలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో, గ్రామ పంచాయతీ, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాల యాలలో, సంబంధిత ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్‌వో), జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్యాలయంలో ప్రద ర్శించినట్లు తెలిపారు. ఈ జాబి తాలో మీపేరు నమోదును సరి చూసు కోవాలని, జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు నమోదుకు ఫారం–6, ఓటరు నమోదుపై అభ్యంత రాలు ఉన్నట్లయితే ఫారం–7 ద్వారా, సవరణలు ఉన్నట్ల యితే ఫారం–8 ద్వారా ఫిబ్రవరి 2వ తేదీ వరకు సంబంధిత బూత్ లెవల్ అధికారి (బీఎల్‌వో), లేదా సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి, తహసీల్దార్(ఎఈఆర్‌వో) లేదా ఓటర్ల నమోదు అధికారి (ఈఆర్‌వో) వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలి పారు. అదేవిధంగా ఈనెల 20, 21(శని, ఆదివారాలు) రెండు రోజు లలో అందరు బూత్‌లెవల్ అధి కారులు తమ తమ పోలింగ్ కేంద్రా లలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అందుబాటులో ఉంటారని, మీ పేరు ఓటరు



జాబితాలో నమోదు అయినది లేనిది అక్కడ చూసుకోవచ్చునని తెలియచేశారు. నమోదు కానివారు(ఫారం–6), అభ్యంత రాలు (ఫారం–7), సవరణలు (ఫారం–8) ఉన్నవారు సంబంధిత ఫారాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

# గుర్రంపేట, పెద్దాపూర్‌లో మంత్రి సీతక్కకు ప్రజల బ్రహ్మారథం

**ఎల్లమ్మ గుడిని దర్శించుకున్న మంత్రి**

**గుర్రంపేట గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతరను అభివృద్ధి చేస్తా**

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా. సీతక్క**

వెంకటా పూర్, జనవరి 18, ప్రభాతవార్త : పంచా యతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కు వెంకటాపూర్ (భూపాలపల్లి) మండలం లోని పెద్దాపూర్, గుర్రంపేట గ్రామాలలో ప్రజలు బ్రహ్మారథం పట్టారు. భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి ఆమె గురువారం పెద్దాపూర్ గ్రామంలోని గ్రామదేవత ఎల్లమ్మ ఆలయాన్ని, గుర్రంపేట గ్రామంలోని సమ్మక్క సారలమ్మ జాతర ప్రదేశాన్ని సందర్శించారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్



మిశ్రా పాల్గొన్న ఈ కార్య క్రమంలో ఆమె ప్రజలతో మమే కమై వారితో ఆత్మీ యంగా కలిసిపోయారు. ప్రజల సమస్యలను సావ ధానంగా విని వాటి పరిష్కా రానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గుర్రంపేట సమ్మక్క సార లమ్మ గద్దెలను సంద ర్శించి మొక్కుకున్నారు. జాతర చైర్మన్ కొండపర్తి సారంగ పాణి మంత్రి సీత క్కకు గిరిజన పూజారు లతో కలిసి స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా సిఎం రేవంత్ రెడ్డి పాటుపడుతున్నారని సీతక్క వివరించారు. ఆరు గ్యారంటీల స్కీమును పక్కాగా అమలు చేసి ప్రజలకు మేలు చేస్తామని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, డీఎస్పీ ఎన్. రవీందర్, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, టీపీసీసీ సభ్యురాలు రవళిరెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి,



మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎమ్డీ. సుకురు, మండల పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ఎమ్డీ. చాంద్ పాషా, వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, నల్లెల భరత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోడూరు రమేష్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జంగిలి రవి, మిల్కూరి ఐలయ్య, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రాకర్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు వీరేష్, ములుగు బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ దొంతరవేని కుమార స్వామి, సుబ్బక్క పల్లి సర్పంచ్ సుమన్, గుర్రంపేట గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు ఎమ్డీ. వసీం, పెద్దాపూర్ గ్రామకమిటీ అధ్యక్షులు మామిండ్ల రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు

*ఐనవోలు,ప్రభాతవార్త*



ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో దేవాదాయశాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు సంజీవ రెడ్డి పర్యవేక్షణలో మహబూబాబాద్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వర సేవ సమితి సభ్యులు గురువారం స్వామివారి హుండీ ఆదాయాన్ని లెక్కించారు.18 రోజులలో రూ.31,36,817లు హుండీ ఆదాయం రాగా వివిధ టికెట్ల ద్వారా ఆదాయ ం రూ.69,33,448లు మొత్తం ఆదాయం రూ.1,00,70,265 లు వచ్చినట్లు ఆలయ ఈవో తెలపారు.మిశ్రమ వెండి,బంగారం తిరిగి హుండీలో వేశారు.గత సంవత్సరం కంటే రూ.16,21,369లు ఎక్కువగా వచ్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లయ్య,ఏఎస్సై సత్యనారాయణ,హెడ్ కానిస్టేబుల్ రఘుణరెడ్డి,ఉత్సవ కమిటీ సభ్యులు,సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## పీఆర్టీయు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క

*ములుగు, జనవరి 18, ప్రభాతవార్త :*



పీఆర్టీయుటిఎస్ ములుగు జిల్లా డైరీ, క్యాలెండర్ లను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పీఆర్టీయుటిఎస్ ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు దేవులపల్లి సత్య నారాయణ, జిల్లా అధ్యక్షులు కాసర్ల రమేష్, జిల్లా ప్రధానకార్యదర్శి వేం యాకూబ్ రెడ్డి ల ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు సంఘ బాధ్యులు గంట సంజీవ రెడ్డి, ధర్మయ్య, ప్రవీణ్, ముకుంద, పెండ్యాల సలేంద్రం, ఓదెల వేణుగోపాల్, కోకిల శ్రీరంగం, మల్లయ్య, రాజు నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సఖీ కేంద్రం పరిశీలించిన అదనపు కలెక్టర్

*జనగామ రూరల్, జనవరి 18 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని వడ్లకొండ గ్రామంలోగల ఇరిగేషన్ క్వార్టర్స్‌లో ఉన్న సఖీ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ గురువారం సందర్శించారు. నిర్మాణంలో ఉన్న సఖీ కేంద్ర భవనం ఈనెల 26లోగా పూర్తి కావాలని సంబంధిత అధి కారు లను ఆయన ఆదే శించారు. అనంతరం ఆయన సఖీకేంద్రంలోని సిబ్బందితో మాట్లాడుతూ సఖీ కేంద్రం ద్వారా మహిళలకు అందిస్తున్న సేవల గురించి తెలుసుకుని సిబ్బందికి తగు సూచనలు చేశారు. వాటికి సంబం ధించిన దస్త్రాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అది .కారిణి జె.జయంతి, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ హుస్సేన్, సఖీకేంద్రం ఎన్జీవో ప్రెసిడెంట్ పరిమళ, రేణుక, సిబ్బంది పాల్గొ న్నారు.

